THE SOCIETIES REGISTRATION ACT

(Act 35 of 2001)

సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టము

తెలుగు వ్యాఖ్యతో

By

V.V. RAMANA B.A., B.L.

V.V. NAGESH SHARMA B.Com, M.L.

ADVOCATES

T.T.D. Street, KAKINADA-1.

Published by

SYAMALA PUBLICATIONS,

T.T.D. Street, KAKINADA-1.

Phone : 375208

"THE SOCIETIES REGISTRATION ACT"

(Act 35 of 2001, 2002 Edition) **Rs. 30/-**

సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం (తెలుగు వ్యాఖ్యతో)

Authors :

V.V. RAMANA, B.A., B.L.
V.V. NAGESH SHARMA, B.Com., M.L.
Advocates, T.T.D. Mandapam side Street,
Kakinada - 533 001.

Publishers :

SHYAMALA PUBLICATIONS,
D.No. 23-7-23, T.T.D. Mandapam side Street,
KAKINADA - 533 001.
PH : 0884 - 375208

2002 Edition, Copies : 1000

For Copies :

1. శ్యామల పబ్లికేషన్స్, కాకినాడ - 1, ఫోన్ : 0884-375208.
2. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్ - 1, విజయవాడ, తిరుపతి, విశాఖ, వరంగల్.
3. ప్రజాశక్తి బుక్ హౌస్, విజయవాడ, తిరుపతి, హనుమకొండ, ఖమ్మం.
4. లా పబ్లికో, కోటి, హైదరాబాదు, A.L.D., A.L.T. పబ్లికేషన్స్, HYD.
5. సుజాత లా హౌస్, కోటీ, హైదరాబాదు.
6. ఆసియా లా హౌస్, Opp : హైకోర్టు, హైదరాబాదు.
7. ఎస్. గోగియా & కో, Opp : హైకోర్ట్, హైదరాబాదు.
8. గోగియా లా ఏజెన్సీ, Opp : హైకోర్ట్, హైదరాబాదు.
9. వినోద్ లా హౌస్, విశాఖ.
10. నవోదయ బుక్ హౌస్, విజయవాడ.
11. నవరత్న పబ్లికేషన్స్, ఏలూరు రోడ్, విజయవాడ.
12. డెక్కన్ లా హౌస్, విజయవాడ - 2.
13. శ్రీ వెంకటరమణ బుక్ డిపో, విజయవాడ.
14. ఆంధ్రా లా హౌస్, విశాఖ.
15. అన్ని R.T.C. కాంప్లెక్సులలో గల బుక్‌స్టాల్స్‌లో దొరుకును.

Printed at R.S. Publications, Samalkot. Ph: 327454

తొలిపలుకులు

ఆంధ్రప్రదేశ్ సొసైటీల రిజిస్ట్రేషను చట్టము (Act 35 of 2001) గవర్నమెంట్ ఆమోదము పొంది 10-10-2001వ తేదీన గజెటులో ప్రచురణ చేయబడినది. ఇది ఆంధ్రప్రదేశ్ అంతటికి వర్తించును. కోస్తాఆంధ్ర - రాయలసీమ - తెలంగాణా ప్రాంతములన్నిటికి వర్తించును.

బ్రిటీష్ పరిపాలన కాలములో కేంద్ర ప్రభుత్వముచే ఆమోదింపబడి అమలు జరుగుచుండిన Central Act 21 of 1860 ఈ కొత్త చట్టములోని 32 సెక్షను ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముకు సంబంధించినంత వరకు Repeal చేయబడినది. అనగా తొలగింపబడినది. నూటనలభై సంవత్సరములకు పైగా అమలులో ఉండిన చట్టమునకు ఎన్నో మార్పులు - కూర్పులు - చేర్పులు చేయుట అవసరమైనది. తెలంగాణాలో అమలులో ఉండెడి Act - I of 1350 ఫసలీ - చట్టము కూడా ఈ కొత్త చట్టములోని 32వ సెక్షను ద్వారా Repeal చేయబడినది.

సొసైటీల formation, Registration, dissolution చేయుటకు వివరములతో Provisions కల్పింపబడినవి.

ఒక ముఖ్యగమనిక : ఈ చట్టము క్రిందకి రిజిస్టరీ కాబడు సంస్థలేవీయు వ్యాపార దృష్టితోగాని, లాభార్జన ఉద్దేశ్యముతోగాని ప్రారంభింపబడునవి కావు.

లాభార్జనకు, వ్యాపార సంస్థలు వ్యక్తిగతంగాను, Partnesrship, Joint-Stock కంపెనీలు, Private Limited కంపెనీలు, పెద్ద పరిశ్రమలు ఎన్నో రకములైనవి కలవు. ఈ చట్టము వాటి విషయముల జోలికిపోదు.

విద్య, వైజ్ఞానిక రంగాల అభివృద్ధికి, లలిత కళలు, ఇతర సాహిత్యముల విస్తరణ నిమిత్తం, సత్రములు, వైద్యశాలలు నెలకొల్పుట - మత ప్రచారము - వ్యాప్తికి దోహదము చేయునవియు - ఇట్టివేయగు ఇతర సాహిత్య సాంస్కృతిక అభివృద్ధికి దోహదము చేయు ఉద్దేశ్యము కలవియు, మహిళా మండలులు - యువజనాభివృద్ధి సంస్థలు స్థాపించుటకు కృషి చేయుటకు ఈ సంస్థలు తోడ్పడును.

ఒకే సదుద్దేశ్యముగల వ్యక్తులు ఒక సంఘముగా ఏర్పడి, దాని ముఖ్యోద్దేశములను Memorandum of Association ద్వారా సొసైటీల రిజిస్ట్రారుకు తెలియపరచి - ఆ సొసైటీ వ్యవహారము లెట్లుండవలెనో, దాని తీరు తెన్నులను ప్రకటించు రూల్సు తయారు చేసి Bye-Laws ను కూడా రిజిస్ట్రారుకు పంపాలి;

ఈ చట్టము క్రింద పనిచేయు ఏ సొసైటీకైన కొంతమంది సభ్యులు వారి Membership మరియు General Body అగును. అందు నుండి ఒక అధ్యక్షునో - Chair person - మరియు Vice President, సెక్రటరీ - జాయింటు సెక్రటరీ - ట్రెజరరు, కమిటీ మెంబర్లు ఉండుట అవసరం గనుక వారిని ఎన్నుకొందురు - వారి అర్హతలు - పదవీ కాలము - మీటింగులు - తీర్మానములు - Winding up ఆస్తుల డిస్ట్రిబ్యూషను - ఆడిటర్ల appointment మొదలగు అంశములన్నిటికి సంబంధించి Bye-Laws తయారుచేసి General Body Members మెజారిటీ సభ్యులచే ఆమోదింపబడిన వాటిని Registrar కి పంపాలి.

ప్రతి సొసైటీకి ఒక రిజిష్టర్డు ఆఫీసు ఉండాలి. దాని ఎడ్రస్సు అందరికి తెలియునట్లు ప్రకటించాలి. Membership రిజిష్టరు, Minutes Book Accounts, సొసైటీకి సంబంధించిన డాక్యుమెంట్సును కమిటీవారి ఆధీనంలో ఉంచి Members కి అందుబాటులో ఉంచాలి.

కార్యవర్గ సభ్యులే సొసైటీ యొక్క కమిటీ అని గుర్తించాలి.

సొసైటీ యొక్క Finance ఏ Bank లలో నిల్వ చెయ్యాలో కమిటీలో ఎవరెవరు Operate చేయదగుదురో అవియన్ని Bye-Laws లో వ్రాసుకోవడం మంచిది.

సొసైటీ యొక్క కమిటీ మూడు నెలల కొక పర్యాయం - General Body సంవత్సరానికొక పర్యాయం సమావేశం అయి సొసైటీ యొక్క స్థితిగతులు - ఆదాయ వ్యయములు మొదలగు అన్ని అంశములపై కూలంకషంగా చర్చించి తీర్మానించుకోవాలి.

అతి ముఖ్యమైన విషయములు చర్చించుటకు స్పెషల్ మీటింగు ఏర్పాటు చేయుట, అందు స్పెషల్ తీర్మానములను ఆమోదించుట మొదలగునవి ఆయా సెక్షనుల వద్ద వివరముగా వ్రాయబడినవి.

పై విధంగా ఏర్పడి - రిజిష్టరీ కాబడి వ్యవహరించే ఏ సొసైటీ అయినా అది ఒక ప్రత్యేకతను సంతరించుకొని విశిష్ట వ్యక్తిగా రూపొంది నిర్దిష్ట కార్యక్రమాలను నిర్వర్తించగలదని తెలుసుకోవాలి. అట్టి సొసైటీ Body Corporate అయి - perpetual Succession and a common seal కలిగి వ్యవహరిస్తుంది.

వీటన్నిటిపైన రిజిస్ట్రారుకు రిజిస్ట్రార్లందరిపైన రిజిస్ట్రార్ జనరల్‌కు అజమాయిషీ చేసే హక్కుంది.

అవసరం వెంబడిని సొసైటీ సభ్యులు న్యాయసిద్ధి కొఱకు ఏ జిల్లాలో అయితే ఆ సొసైటీ ఉందో ఆ జిల్లా కోర్టును ఆశ్రయించవచ్చును.

ఏవేని అనివార్యకారణములచే సొసైటీని మూసివేయవలసి వస్తే సదరు సొసైటీ ఆస్తులను ఇట్టివే అయిన ఆశయములు గల మరియొక సొసైటీకి చెందజెయ్యాలి.

ఈ Act ను వీలైనంత స్పష్టముగా అందరికి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో తెలుగు వివరణతో ప్రచురించాము. తక్కువ వ్యయంతో ప్రజాబాహుళ్యానికి అనేక రంగాలలో సేవలందించుటకు ఈ సొసైటీలు ఉపకరిస్తాయి.

శుభమస్తు

కాకినాడ
1-7-2002

ఇట్లు
వి.వి. రమణ B.A., B.L.
వి.వి. నాగేశ శర్మ B.Com, M.L.

CONTENTS

STATEMENT OF OBJECTS AND REASONS

CHAPTER I
PRELIMINARY

CHAPTER II
REGISTRATION OF SOCIETIES

CHAPTER III
MANAGEMENT AND ADMINISTRATION

CHAPTER IV
DISPUTES, DISSOLUTION AND WINDING-UP

CHAPTER V
MISCELLANEOUS

THE ANDHRA PRADESH SOCIETIES REGISTRATION ACT, 2001

STATEMENT OF OBJECTS AND REASONS

At present, the law relating to the Societies and their registration, is governed by the Societies Registration Act, 1860 (Central Act 21 of 1860) in the Andhra Area of the State of Andhra Pradesh and by the Andhra Pradesh (Telangana Area) Public Societies Registration Act, 1350 Fasli (Act i of 1350 Fasli) in the Telangana Area of the State of Andhra Pradesh. The said Acts are found to be not exhaustive in certain material aspects. In order to have comprehensive law and to secure uniformity in the laws applicable throughout the State, it is proposed to have single and comprehensive legislation in this behalf applicable to the entire State by repealing the Societies Registration Act, 1860 in its application to the Andhra Area of the State of Andhra Pradesh and the Andhra Pradesh (Telangana Area) Public Societies Registration Act, 1350F.

The Andhra Pradesh Societies Registration Bill 1999 has been introduced in the Legislative Assembly of the State on 23rd March, 1999 as L.A. Bill No.4 of 1999 and the same has lapsed due to dissolution of the Tenth Legislative Assembly. It is, therefore, decided to reintroduce the same Legislation.

This Bill seeks to give effect to the above decisions.

(ACT NO. 35 OF 2001)

Received the assent of the Governor on the 9th October, 2001 and the said assent is hereby first published on the 10th October, 2001 in the Andhra Pradesh Gazette, Part IV-B (Ext.).

An Act to consolidate and Amend the law relating to the registration of Societies situated in Andhra Pradesh Promoting Art, Fine Arts, Charity, Crafts, Religion, Sport, Literature, Culture, Science, Philosophy, Political Education or any Public Purpose and for matters connected therewith or incidental thereto.

Be it enacted by the Legislative Assembly of the State of Andhra Pradesh in the Fifty-Second Year of the Republic of India as follows :

వ్యాఖ్య

ఏదేని ఒక చట్టమును తయారు చేసి ప్రకటించునపుడు దాని ఉద్దేశ్యం ఏమిటో, ఎందుకు చేయవలసివచ్చినదో సూక్ష్మంగా ప్రియాంబుల్ - ప్రిలిమినరీలోను తెలియజేస్తారు. సాధారణంగా ఏవైనా లోపాలుంటే వాటిని సరిదిద్దడం కొరకు, కొత్తవి చేర్చవలసి ఉంటే వాటిని చేర్చే నిమిత్తం - ఇంకను దానికి సంబంధించిన విషయములకు చట్ట రూపమైన ప్రతిపత్తినిచ్చేందుకు క్రొత్త చట్టాన్ని ఆమోదిస్తారు.

ఈ ఆంధ్రప్రదేశ్ సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం కూడా అటువంటిదే. ఈ చట్టము A.P. అసెంబ్లీ అమోదము పొంది గవర్నరు యొక్క Consent ను 9-10-2002న పొంది 10-10-2001వ తేదీన A.P. అసాధారణ గజెట్లో ప్రకటించబడినది. ఇది A.P. Act 35 of 2001 గా ప్రచురించబడినది.

బ్రిటీష్ పరిపాలనలో కొన్ని చట్టాలు రూపొందించబడినవి. అవి అప్పటి బ్రిటీష్ ఇండియాకే పరిమితం. స్వతంత్ర సంస్థానాలకు వర్తించేవి కావు. ఆనాటి నైజామ్ సంస్థానం బ్రిటీష్ పరిపాలనలో లేదు. అందుచే కేంద్ర గవర్నమెంటుచే ఆమోదింపబడి అమలు జరుపబడుచున్న సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టము Act 21 of 1860 ఇప్పటి తెలంగాణా ఏరియాకు అమలు జరిగెడిది కాదు. అందుచే A.P. Formation అయ్యాక ఇందు నిమిత్తం ఒక సమగ్రమైన చట్టాన్ని ఆమోదించాలని A.P. గవర్నమెంటు ఈ క్రొత్త సొసైటీల చట్టాన్ని ఆమోదించినది. ఇంత వరకు తెలంగాణా ఏరియాలో అమలు జరుగుచున్న Act-I of 1350 ఫసలీ చట్టము పైన వ్రాయబడిన కేంద్ర ప్రభుత్వ చట్టం Act 21 of 1860 రెండింటిలోనూ ఉన్న లోపాలను సవరించి సమగ్రమైన చట్టాన్ని తీసికొని రావాలనే ఉద్దేశ్యంతో ఈ A.P. Act -35 of 2001 ఆమోదించబడినది. దీని ఆమోదముతో Act 21 of 1860 యున్ను, A.P. తెలంగాణా Act-I of 1350 ఫసలీయున్ను రద్దు చేయబడినవి. అందుచే ఈ చట్టము యొక్క ముఖ్యోద్దేశ్యం ఏమనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటికి ఒకే విధమైన చట్టం ఉండాలని, అందుకు అవసరమైన సవరణలు చెయ్యాలన్నది మరియొక ఉద్దేశ్యం. అంతేకాక రాష్ట్రంలో కళలు - లలిత కళలు - ధర్మాదాయములను, Crafts, మతం, విద్య, సైన్సు, క్రీడలు, సాహిత్యం, వేదాంతం, రాజకీయ చైతన్యం మొదలగు వాటిని అభివృద్ధి పరచుటకు అటువంటివేయగు ఇతర చైతన్యవంతమైన కళలలను ప్రోత్సహించుటకు ఈ చట్టము ఉద్దేశింపబడినది.

అయితే ప్రియాంబుల్‌లోగాని, ప్రిలిమినరీలోగాని చెప్పబడినవి అమలు చేయకపోయినా - అమలు జరుపుటలో భేదములున్నా అందు విషయమై ఏ

ఒక్కరును కోర్టును ఆశ్రయించుటకు వీలు లేదు. (Preamble is not Justiciable అని తెలుసుకోవాలి.)

ఇండియా రిపబ్లిక్‌గా అవతరించిన 52వ ఏట ఈ చట్టము A.P. అసెంబ్లీచే ఆమోదింపబడినది.

★

CHAPTER - I

PRELIMINARY

1. Short Title, Extent and Commencement :-

1. This Act may be called the Andhra Pradesh Societies Registration Act, 2001.
2. It extends to the whole of the State of Andhra Pradesh.
3. It shall come into force on such date as the Government may be notification, in the Andhra Pradesh Gazette, appoint.

వ్యాఖ్య

ఈ చట్టమును 2001 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టము అని పిలువదగును.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి ఈ చట్టము వర్తించును. అంటే రాష్ట్రమంతటా ఈ చట్టము అమలు జరుగును అని గుర్తించాలి.

గవర్నమెంటు గజెట్లో ప్రచురించిన తేదీ నుండి ఇది అనగా Act 35 of 2001 అమలులోనికి వచ్చును.

2. Definitions :-

In this Act, Unless the context otherwise requires :-

(a) "**Alter**" and "**Alteration**" shall include the making of additions and supplying of ommissions;

(b) "**Bye-Laws**" means the bye-laws of a society;

(c) "**Committee**" means the executive committee appointed under Section 14 or any person or body of persons to whom the management of the affairs of a society is entrusted by its bye-laws;

(d) "**Court**" means in the cities of Hyderabad and Secunderabad, the City Civil Court, and elsewhere, the Principal Civil Court of original jurisdiction;

(e) "**Document**" includes summons, notice, requisition, order, or other legal process, and registers, whether issued, sent or kept in pursuance of the provisions of this Act or of any other laws or otherwise;

(f) "**Financial Year**" means the period of twelve months for which the accounts of a society are required to be made up by the bye-laws and if the bye-laws do not so provide, the period of twelve months ending with the 31st March, of each year;

(g) "**Government**" means the State Government of Andhra Pradesh;

(h) "**Member**" means a person, individual or body corporate, who/ which, having been admitted to membership in any society has not resigned or ceased to be a member, or been removed from membership, in accordance with the bye-laws of that society;

(i) "**Memorandum**" means the memorandum of association of a society as originally framed or as altered, from time to time, in pursuance of the provisions of this Act or the Societies Registration Act, 1860 (Central Act 21 of 1860) or the Andhra Pradesh (Telangana Area) Public Societies Registration Act, 1350 Fasli (Act 1 of 1350F) as the case may be;

(j) "**Notification**" means a notification published in the Andhra Pradesh Gazette and the word notified shall be construed accordingly;

(k) "**Officer**" includes any director, manager, treasurer, trustee, secretary, member of the Committee, or any person appointed by a society to sue and be sued on its behalf and any other person empowered under the rules or the bye-laws to give directions in regard to the business of a society;

(l) "**Registrar**" means an officer of the Registration Department, not below the rank of Sub-Registrar as may specifically empowered by the Government to exercise the powers of a Registrar under this Act;

(m) "**Registrar General**" means the Inspector General of Registration Act, 1908, (Central Act 16 of 1908);

(n) "**Society**" means a Society registered or deemed to be registered under this act; and

(o) "**Special Resolution**" means, resolution passed by a majority of the total members of the society and not less than three-fifths of the members present and voting in a meeting, of which not less than fourteen clear days notice, exclusive of the date of despatch of the notice and the date of meeting, specifying the intention to propose the resolution as special resolution, has been duly given.

వ్యాఖ్య

ఈ సెక్షనులోని నిర్వచనములీయబడినవి. **Alter** అంటే మార్పు చేయుట అని తెలుసుకోవాలి. ఒక సొసైటీని form చేసినప్పుడు అది యెట్లు పని చేయవలెనో సూచించునవి **Bye-Laws**. ఇవి సొసైటీ సభ్యులచే ఆమోదింపబడి ఆ సొసైటీ పని చేయు తీరును తెల్పుచుండును. వాటిని అవసరం వెంబడిని మార్పు చేసికొను అధికారం సొసైటీకి ఈయబడినది.

ఏదేని ఒక సొసైటీ యొక్క వ్యవహారములను, నడిపించు పద్ధతిని ఎవరైనా ఒక వ్యక్తికిగాని, కొద్ది మంది సభ్యులకుగాని అప్పగించితే దానిని కమిటీ అంటారు. ఆ కమిటీని ఎట్లా ఎన్నుకోవాలో, ఏర్పాటు చెయ్యాలో ఈ Act లోని 14వ సెక్షను చెప్పుచున్నది. Bye-Lawsనుఅనుసరించే ఆ సొసైటీ కమిటీని ఏర్పాటు చెయ్యాలి. సొసైటీ యొక్క వ్యవహారములన్నిటిని ఆ కమిటీయే Management చేయుచుండును.

కోర్టు అంటే హైదరాబాద్-సికింద్రాబాద్ జంటనగరాల్లో సిటీ సివిల్ కోర్టులున్నాయి. జంటనగరాలు కాక మిగతా రాష్ట్రమంతటా సివిల్ వ్యవహారముల పరిష్కారం నిమిత్తం ఏర్పరచబడిన ప్రధాన సివిల్ న్యాయస్థానం అని తెలుసుకోవాలి. అయితే ఆ సొసైటీ ఉన్న ప్రదేశాన్ని బట్టి అందుపై జూరిస్ డిక్షను గల ప్రధాన సివిల్ న్యాయస్థానము (Junior Civil Judge, Senior Civil Judge) జిల్లా జడ్జి కోర్టుల పరిధిలోకి వస్తాయి.

డాక్యుమెంటు అనే దానికి చాలా విశాలమైన నిర్వచనం ఈయబడింది. సమను, నోటీసు ఆర్డరు, రిక్విజిషన్, మరేదేని కోర్టు నుండి వచ్చిన Legal Process, అంతేకాక ఈ చట్టంలోని నిబంధనల ననుసరించి Maintain చేయబడు రిజిస్టర్లు, అటులనే ఏ ఇతరములైన Law కి సంబంధించిన రూల్సు ప్రకారం వ్రాయబడు రిజిస్టర్లు కూడా ఈ నిర్వచనం క్రిందికి వస్తాయి.

Financial Year అంటే ఏదేని సొసైటీ తన Bye-Laws ద్వారా ఎంచుకొనిన 12 నెలల వ్యవధానం కల సంవత్సరం, అటువంటి దేదీ ఎంచుకోకపోతే మార్చి నెల 31వ తేదీతో అంతమయ్యే 12 నెలలు గల సంవత్సరం అని తెలుసుకోవాలి. ఏదేని సొసైటీ జనవరి 1వ తేదీ నుండి డిసెంబరు 31వ తేదీ వరకు గల సంవత్సరాన్ని Bye-Law ద్వారా ఎన్నుకోవచ్చును.

గవర్నమెంటు అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నమెంటే అని తెలియాలి.

మెంబరు అంటే ఒక వ్యక్తి కావచ్చు లేదా ఒక Person కావచ్చు. Person అంటే ఏదేని Recognise చేయబడిన సంస్థ కూడా Person కావచ్చు; అంతేకాక తాను తన మెంబర్ షిప్పుకు రాజీనామా చేయని వ్యక్తియు, సొసైటీ నుండి తొలగింపబడని వ్యక్తియు మెంబరు అని పిలువబడుదురు.

నోటిఫికేషన్ అంటే A.P. గజెట్‌లో చేయబడిన ప్రచురణ. **నోటిఫైడ్** అన్నా అదే అర్థము.

మెమోరాండం అంటే ఒక సొసైటీ యొక్క సభ్యులచే ఈ చట్టంలో చెప్పబడిన ప్రకారం ఆమోదించబడినది గాని లేదా Act 21 of 1860 ప్రకారం ఆమోదింపబడి అమలులోనున్నవి Act-I of 1350 ఫసలీ చట్టం ప్రకారం అమలులో ఉండి, Telangana Area Public Societies రిజిస్ట్రేషన్ Act ప్రకారం ఆమోదింపబడి అవసరాన్ని బట్టి చట్టరీత్యా మార్పులు చేయబడిన మెమోరాండం అనియర్థము.

ఆఫీసర్ అనగా ఈదిగువ చెప్పబడిన వ్యక్తులలో ఎవరైనా కావచ్చును.

డైరెక్టరు, మేనేజరు, ట్రస్టీ ట్రెజరరు, సెక్రెటరీ; కమిటీ మెంబరు, ఇంకను సొసైటీచే ఏవేని దావాలు చేయుటకు; చేయబడిన వాటిని Defend చేయుటకు అధికారము పొందిన వ్యక్తి అని తెలుసుకోవాలి. అంతేకాక సదరు ఆఫీసరు ఆ సొసైటీకి సూచనలను ఇచ్చువానిగా కూడా గుర్తించాలి.

రిజిస్ట్రారు అనగా రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటుకు సంబంధించిన ఆఫీసరు. అయితే Sub-Registrar కు తక్కువ Rank కాని Officer మరియు ఇందు నిమిత్తం

స్పెషల్‌గా అధికారం పొందిన Sub-Regitrar అని గుర్తించాలి. అట్టి Sub-Registrar ఈ Act ననుసరించి గవర్నమెంటుచే అధికారం పొందిన ఆసామీ అయి ఉండాలి.

రిజిస్ట్రార్ జనరల్ అనగా Central Act 16 of 1908 రిజిస్ట్రేషన్ చట్టంలో చెప్పబడిన Inspector General of Registration అని తెలుసుకోదగును.

సొసైటీ అనగా ఈ చట్టంలోని అంశములను బట్టి రిజిస్టరీ అయిన సొసైటీగాని, లేదా సొసైటీగా పరిగణింపబడే సొసైటీకాని (deemed to be a Society) కావచ్చును.

స్పెషల్ రిజల్యూషన్ అంటే సొసైటీ యొక్క మొత్తం సభ్యులలో మెజారిటీ సభ్యులచే ఆమోదింపబడి ఉండాలి. అంతేకాక ఆ మీటింగుకు హాజరై, ఓటింగులో పాల్గొన్న సభ్యులలో అయిదింట మూడు వంతుల మంది సభ్యులచే ఆమోదింపబడాలి. అయితే అట్టి మీటింగుకు నోటీసు జారీ చేయబడాలి. ఆ నోటీసు పంపిన తేదీ - మీటింగు తేదీకి మధ్య 14 రోజుల వ్యవధానం ఉండాలి. ఈ మీటింగు ఎందు నిమిత్తమో ఆ నోటీసులో తెలియజేయబడాలి.

అనగా స్పెషల్ మీటింగుకు దాని ఉద్దేశ్యం తెలియజేస్తూ clear గా 14 రోజుల వ్యవధానం ఇచ్చి నోటీసు పంపాలి. మొత్తం సొసైటీలో ఉన్న సభ్యుల సంఖ్యలో మెజారిటీ ఆ తీర్మానాన్ని ఆమోదించాలి. ఆ మొత్తంలో మీటింగుకు హాజరై ఓటింగులో పాల్గొన్న సభ్యులలో అయిదింట మూడవ వంతు మెజారిటీతో ఆ తీర్మానం ఆమోదించబడితే దాన్ని స్పెషల్ రిజల్యూషన్ అంటారు. ఈయబడే మీటింగు నోటీసులో మీటింగు ఏ తేదీన జరుగునో, ఏ స్థలమో, ఎన్ని గంటలకో, ఏ తీర్మానం గురించి చర్చించడానికి ఆ మీటింగు పిలవబడుతుందో మొదలగు వివరాలన్నిటినీ ఆ నోటీసులో తెలియజేయాలి.

★

CHAPTER - II

REGISTRATION OF SOCIETIES

3. Societies which may be registered under this Act :-

(1) Any seven or more persons forming a society which has for its object the promotion of art, fine art, charity, crafts, religion, sports (Excluding, philosophy or diffusion of any knowledge or any Public purpose may be registered under this Act.

(2) No Society of which a firm, whether registered or not or an unincorporated association of individuals is a member shall be registered under this Act.

(3) Nothing contained in Sub-section (2) shall preclude the Registration under this Act of a society on the ground that a partner as defined in Section 4 of the Indian Partnership Act, 1932, (Central Act 9 of 1932) or a member of an unincorporated Association of Individuals is, in his individual capacity, a member of the society.

వ్యాఖ్య

ఈ చట్టములో చెప్పబడిన అంశముల ద్వారా రిజస్టరీ చేయబడు సొసైటీలు ఏవనగా :

ఎవరేని ఏడుగురు లేదా అంతకు మించిన వ్యక్తులు ఒక సొసైటీ క్రింద ఏర్పడి తాము ఏర్పాటు చేసిన సొసైటీ యొక్క ముఖ్యోద్దేశము కళలను - లలిత కళలను, దానధర్మములను,Craftsని, మతము - క్రీడలను, సాహిత్యమును, Cultureని, సైన్సును; రాజకీయ చైతన్యమును, వీటికి సంబంధించిన ఇతర విషయములను ప్రోత్సహించుటకు, అభివృద్ధి చేయుటకు అయినదిగా ఉండే సొసైటీలను రిజిస్టరీ చేయబడును. అంతేకాక ప్రజా బాహళ్యమునకు విజ్ఞానమును విస్తరింపజేయు ఉద్దేశ్యము కలవాటిని కూడా రిజస్టరీ చేయబడును.

(అయితే క్రీడారంగంలో Chanceపై ఆధారపడేవి దీని క్రిందకి రావు.)

ఇక్కడ ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. స్కూళ్ళను, కళాశాలలను, ఇంజనీరింగు పోలిటెక్నిక్, మెడికల్, సంస్కృత కళాశాలలను నెలకొల్పు ఉద్దేశ్యము కలవన్నియు ముందుగా రిజిస్టరీ చేయబడిన సొసైటీ నుండే ఆవిర్భవించును. అట్టి కళాశాలలకు, సంగీత - సాహిత్య సంస్థలకు సొసైటీయే ప్రప్రథమం అని తెలుసుకోవాలి.

ఈ Act క్రింద రిజిస్టరీ చేయబడు సొసైటీలకు ధనార్జనర ముఖ్యోద్దేశము కాకూడదు. కళాశాలలను, సంస్థలను సొసైటీల ద్వారా స్థాపించి కళలను అభివృద్ధి చేయుటకు ధన సేకరణ చేయవచ్చును. అంతేగాని ఏ ఒక్క సొసైటీ కూడా ధనసేకరణ నిమిత్తం స్థాపించబడరాదని గుర్తించాలి.

ఏదేని సొసైటీలో రిజిస్టరీ కాబడినను, కాకపోయిను - కొద్ది వ్యక్తుల సమూహముతో గూడిన ఏదేని firm (వ్యాపార సంస్థ) మెంబరుగా ఉంటే ఆ సొసైటీ రిజస్టరీ చేయబడదు.

అయితే ఒక మినహాయింపు ఎవరైనా వ్యక్తితాను ఏదేని firmలో Partnerగా ఉంటే (Central Act 9 of 1932లో 4వ సెక్షను) ప్రకారం లేదా కొంతమంది వ్యక్తుల సమూహంతో కూడిన సంస్థ (Unin Corporated Association of Members) లో మెంబరుగా ఉన్నప్పటికి తాను తన వ్యక్తిగత హోదాలో, సదరు సొసైటీలో మెంబరుగా ఉండవచ్చును.

4. Memorandum of Association of Society, and Bye-laws to be filed with Registrar :-

(1) For the purposes of Registration of a Society there shall be filed with the Registrar of the district in which the Registered office of the society is to be situated, -- (a) a memorandum of association of the society which shall state, --

i. the name of the society;

ii. the aims and objects of the society;

iii. the names, addresses and occupations of the members of the committee, and

(b) the bye-laws of the society ..

(2) The memorandum of association shall be signed by atleast seven members who are majors and who shall add their addresses, description and occupation if any, in the presence of atleast two witnesses who shall also be knowers and who shall attest with their signatures and add their addresses, description and occupation, if any and the bye-laws shall be signed by the signatories to memorandum of association.

వ్యాఖ్య

ఏదేని సొసైటీని రిజిస్టరీ చేయించుటకు ఏ జిల్లా పరిధిలో ఆ సొసైటీ ఉన్నదో ఆ జిల్లా రిజిస్ట్రారు వద్ద ఆ సొసైటీ యొక్క మెమోరాండం ఆఫ్ ఎసోసియేషన్ దాఖలు చెయ్యాలి. మెమోరాండం ఆఫ్ ఎసోసియేషన్‌లో ఈ క్రింది వివరాలుండాలి :

(i) సొసైటీ యొక్క పేరు.

(ii) సొసైటీ యొక్క ఆశయములు, ఉద్దేశ్యములు.

(iii) కమిటీ మెంబర్ల పేర్లు, ఎడ్రస్సులు, వారి వృత్తులు, సొసైటీ యొక్క bye-laws కూడా దాఖలు చేయాలి.

అట్టి మెమోరాండం ఆఫ్ ఎసోసియేషన్‌పై మేజర్లు అయియుండిన కనీసం ఏడుగురు సభ్యులు సంతకాలు చెయ్యాలి. వారి వృత్తులు, ఎడ్రస్సులు వ్రాయాలి. ఆ ఏడుగురు సభ్యులున్ను మేజర్లు అయిన ఇద్దరు సాక్షుల ఎదుట సంతకాలు చెయ్యాలి. సాక్షులు Attest చేసి వారి వృత్తులు, ఎడ్రస్సులు ఇయ్యాలి. మెమోరాండం ఆప్ ఎసోసియేషన్‌పై సంతకాలు చేసిన సభ్యులు Bye-Laws పై కూడా సంతకం చెయ్యాలి.

ప్రతీ సొసైటీకి మెమోరాండం ఆఫ్ ఎసోసియేషన్ మరియు Bye-Law అత్యవసరం - వాటిపై మేజర్లైన ఏడుగురు సభ్యులు సాక్షుల ఎదుట సంతకాలు చెయ్యాలి.

మేజరు అంటే 18 సంవత్సరముల వయుస్సు పూర్తి అయిన ఆసామీలెవరైనా మేజర్లు క్రింద లెక్క. త్యాగధనులు, సంఘ సేవాతత్పరులు, ఐశ్వర్యవంతులు అయిన వారిని కమిటీ మెంబర్లుగా ఎన్నుకొని, వారిచే మెమోరాండంపై సంతకాలు చేయించితే స్థాపించిన సొసైటీ అనుకున్న ఉద్దేశ్యములను సాధిస్తుంది.

5. Contents of Bye-laws of Societies :-

The bye-laws of a society shall contain provisions in respect of following matters;

(i) Identity of the society which includes name and address particulars of the society,

(ii) Activities of the society,

(iii) Membership of the society i.e., eligibility, admission, withdrawal and termination etc.,

(iv) General body which contains the manner of meetings to be held or convened, quorum, functions and responsibilities etc.,

(v) Office bearers and their appointment/ election/ removal/ recall and their responsibilities etc.,

(vi) Finance which includes types of funds to be raised, appointment of auditors, liability of members for discharge of debts etc., and

(vii) other matters which cover the internal matters of settlement of internal disputes, dissolution of the society etc.

వ్యాఖ్య

సొసైటీ యొక్క Bye-Laws లో ముఖ్యంగా ఈ క్రింది అంశములుండాలి :

1) సొసైటీ యొక్క పేరు - పూర్తి ఎడ్రస్సు - గుర్తు పట్టుటకు అవసరమైన వివరాలు (పెద్ద పట్టణాల్లో అయితే వీధి - బ్లాక్ పిన్ కోడ్ కూడా ఇస్తే మంచిది).

2) సొసైటీ చేపట్టనున్న కార్యక్రమాల వివరాలు

3) సొసైటీలోనికి చేర్చుకొనదగు మెంబర్ల అర్హతలు, తొలగింపు నియమాలు, వారంతట వారు మానుకొను విధానం, ఇంకను మెంబర్‌షిప్‌కు చెల్లించవలసిన చందాలు, విరాళములు - తరగతి వారీ మెంబర్లు - అనగా మహారాజ పోషకులు - మొదలగువారు - ఈ వివరాలుంటే నిండుగా ఉంటుంది. మెంబర్లెవరైనా Continuous గా absent అయినా - సంఘ ఆశయాలకు వ్యతిరేకంగా వ్యవహరించినా వారిని సంఘం నుండి తొలగించుటకు అవసరమగు రూల్సు Bye-Laws లో వివరంగా వ్రాయడం సంఘం యొక్క Smooth Running కి దోహదం చేస్తుంది.

ఇక Bye-Lays లో సర్వసభ్య సమావేశాలు గురించి వ్రాయాలి. General Body లో ఉండదగు సభ్యుల అర్హతలు - సమావేశం ఎన్నాళ్ళ కొక పర్యాయం ఏర్పరచాలో - Quorum ఎంత మంది సభ్యులో వ్రాయాలి. Office Bearers అనగా అధ్యక్ష ఉపాధ్యక్షులు - కార్యదర్శి సహకార్యదర్శులు - కోశాధికారి - కమిటీ మెంబర్లు - వారిని ఎన్నుకొను విధానం - వారి పదవీ కాలం - ఎవరినైనా కమిటీ నుండి తీసివేయాలంటే దాని విధానం అన్ని వ్రాయాలి. ఒక వేళ సంఘాన్ని మూసివేయాలంటే

ఆ సంఘము యొక్క ఆస్తులు ఏ ఇతర సంఘానికి చెందజేయాలో వివరాలు కూడావ్రాయాలి. ఇంకను ఏయే Banks లో సొసైటీ తరపున ఖాతాలు తెఱచుట, Operate చేయు అధికారం ఎవరికి కలదో అవి కూడా చేర్చాలి. అవసరాన్ని బట్టి Bye-Laws ను సవరించుకొను అధికారం కూడా పొందుపరచాలి. Office Bearers యొక్క బాధ్యతలు కూడా వ్రాయించాలి.

అంతేకాక సొసైటీ యొక్క జమా - ఖర్చులను ఆడిట్ చేయుటకు ఆడిటర్లని నియామకం వ్రాయబడాలి. సొసైటీకి ధన సేకరణ, అందునిమిత్తం అనుసరించవలసిన న్యాయ సమ్మతమైన విధానాలు - నిల్వ - ఖర్చు మొదలగు వివరాలు వ్రాయాలి. సొసైటీ చేయు ఋణములు, వాటిని తీర్చే విధానం కూడా చేర్చాలి.

అంతేగాక సొసైటీలో తలయెత్తిన అంతర్గత విభేదాలు, వివాదాలు - వాటి పరిష్కార మార్గం కూడా సూచన చేయబడాలి.

సొసైటీ యొక్క బ్రాంచీలు ఏవైనా Open చేయదలచుకొంటే వాటి నిమిత్తం దరఖాస్తు చేయుట మొదలగునవి కూడా చేర్చవచ్చును.

సొసైటీ యొక్క వెుత్తం వ్యవహారం అంతా ఎలా ఉండాలో Memorandum of Association - Bye-Laws లోను స్పష్టంగా కనబడేటట్లు వ్రాయించి దాఖలు చెయ్యాలి.

6. Societies not to be registered with Undesirable Names :-

(1) No Society shall be registered by a name which contravenes the provisions of the Emblems and Names (Prevention of the Improper use) Act, 1950 (Central Act 12 of 1950).

(2) (a) No society shall be registered in a District by a name, which is identical with that of another registered society in existence in the same District or so nearly resembling it so as to mislead except where the registered society in existence is in the course of being dissolved and signifies in writing its consent to such registration.

(b) Except with the previous sanction in writing of the Government, no society shall be registered by a name which contains any of the following words, namely :-

(i) "Co-Operative" or "Land Development";

(ii) "Reserve Bank"

(iii) "Union" or "State" or any word expressing or implying the sanction, approval or patronage of the Central Government or any State Government; and

(iv) "Municipal" or "Chartered" or any word which suggest or is calculated to suggest connection with any municipality or other local authority;

Provided that nothing in this section shall apply to the societies registered before the date of commencement of this Act.

(3) A society may, by a special resolution change it's name, with a previous intimation to the Registrar in writing.

(4) The change of name shall not affect any right or obligation of the society or any member thereof or render defective any action or other legal proceedings by or against it and any of the members and any action or other legal proceedings which might have been continued or commenced by or against the society by its former name may be continued or commenced by or against the society by its new name.

వ్యాఖ్య

ఇక స్థాపించబడు సొసైటీకి పెట్టదగు పేర్లు :

Central Act 12 of 1950 లో కొన్ని నామకరణాల వివరాలు - నిషేధాలు చెప్పబడినవి. ఆ చట్టంలో చెప్పబడిన దానికి విరుద్ధంగా ఏ సొసైటీకి కూడా పేర్లు పెట్టరాదు. అటువంటి విరుద్ధమైన పేరుతో ఉన్న సొసైటీని రిజిస్టరీ చేయరాదు.

సొసైటీని స్థాపించిన అదే జిల్లాలో అమలులో ఉన్న వ్యవహారంలో వాడుకలో ఉన్న మరియొక సొసైటీ పేరును వాడుకొనరాదు. అందువలన ప్రజానీకాన్ని Mislead చేసినట్లు అనగా తప్పుదోవ పట్టించినట్లు అర్థం వస్తుంది. అదే జిల్లాలో అమలులో ఉన్న సొసైటీ ఏదైనా మూతబడిన యెడల ఆ సొసైటీ యొక్క కమిటీవ్రాత పూర్వకమైన అనుమతితో మాత్రమే సదరు పేరును ఉపయోగించుకోవచ్చును. గవర్నమెంటు యొక్క ఆమోదమును ముందుగా పొందనిదే ఈ క్రింద వ్రాయబడిన పేర్లను ఏ సొసైటీ కూడా వాడుకొనరాదు; అటుల వాడుకుంటే ఆ సొసైటీని రిజిస్టరీ చేయరాదు;

1. "Co-Operative or "Land Development"

2. "Reserve Bank"

3. "Union" oe "State" ఈ పదములు వాడుకుని గవర్నమెంటు యొక్క ఆదరణ సొసైటీకి ఉన్నదనే భావాన్ని వెలిబుచ్చేటట్లు ఆ పదములను వాడరాదు - అట్టి పదములతో కూడుకొనిన సొసైటీని రిజస్టరీ చేయరాదు.

4. Muncipal or Chartered అనే పదములను కూడా వాడుకొనరాదు. మున్సిపాల్టీతోగాని, లేదా ఇతర ప్రాంతీయ సంస్థలతో గాని సొసైటీకి సంబంధం ఉన్నట్లు అర్థం వచ్చే పదములను కూడా ఏ సొసైటీ వాడుకోరాదు. అయితే ఈ చట్టం ప్రారంభించుటకు అనగా అమలులోనికి వచ్చుటకు ముందుగా రిజస్టరీ కాబడిన సంస్థలకు ఇందు చెప్పినవి ఏవియును అడ్డురావు.

రిజస్ట్రారుకు ముందుగా వ్రాతమూలకంగా తెలియజేసి, ఏ సొసైటీ అయినా - సదరు సొసైటీ యొక్క పేరు మార్చుకోవచ్చును. ఇందు నిమిత్తం సదరు సొసైటీ Special Resolution ఆమోదించాలి.

అంటే మొత్తం సభ్యులలో మెజారిటీ సభ్యుల చేతు సమావేశానికి హాజరై వోటింగులో పాల్గొన్న వారిలో అయిదింట మూడు వంతులు మెజారిటీతోను ఆమోదించబడిన Special Resolution ఉంటే సొసైటీ పేరు మార్చుకొనవచ్చును.

అయితే సొసైటీ పేరు మార్పు చేసినందు వలన అంతకు ముందున్న హక్కులు, బాధ్యతలు తొలగిపోవు - సొసైటీ పైనగాని, అందలి మెంబర్లపైగాని తీసికోవలసిన Legal చర్యలన్ని యధాతధంగా సొసైటీ యొక్క పేరుతో Continue అగునని తెలుసుకోవాలి. అంటే పేరు మార్పు వలన హక్కులకు, బాధ్యతలకు అంతరాయం కలుగదు.

7. Registration of Societies :-

(1) Where a society has complied with the provisions of the Act as to registration and on payment of such fees as may be notified under Section 29, the Registrar shall issue to that society a certificate of Registration and such certificate shall be conclusive evidence that the society therein mentioned is duly registered.

(2) The Registrar shall, after the issue of a certificate of Registration to a society enter in a register which may include a register maintained through an electronic device like

computer, the particulars specified in the memorandum, of that society filed and such other particulars as may be notified.

(3) If the Registrar refuses to register a society, an appeal shall lie to the Registrar General within Sixty days from the date of communication of the order of the Registrar refusing to register the society. Every such appeal shall be accompanied by a fee as may be notified by the Government from time to time.

(4) If an application for registration of a society is presented before the Registrar complying with all the provisions of this Act is not disposed of within sixty days the society is deemed to have been registered and the Registrar shall issue a certificate to the effect.

వ్యాఖ్య

ఈ చట్టములో చెప్పబడిన ప్రకారం అన్ని విషయములను సమకూర్చి అనగా Memorandam of Society మరియు Bye-Laws of the Society ఇందులో చెప్పిన ప్రకారం వ్రాయించి సంతకాలు చేసి - సాక్షి సంతకములు చేయించి, ఇందులో 29వ సెక్షను ప్రకారం నిర్ణయింపబడిన రిజిస్ట్రేషను ఫీజు చెల్లించి, రిజిస్ట్రారు వద్ద దాఖలు చెయ్యాలి. ఆ విధంగా దాఖలు చేయబడిన పత్రములను పరిశీలించి రిజిస్ట్రారు ఆ సొసైటీని రిజిస్టరు చేసి, సదరు సొసైటీకి రిజిస్ట్రేషన్ సర్టిఫికేటును ఇవ్వాలి. సదరు సొసైటీ చట్టం ప్రకారం రిజిస్టరీ చేయబడినట్లు దాఖలా ఆ సర్టిఫికేటే. అదియే అన్నిటికి సాక్ష్యాధారము అయి యుండును.

పై విధముగ రిజిస్ట్రేషను సర్టిఫికేటు ఇచ్చిన అనంతరము సదరు సొసైటీ యొక్క వివరములను రిజిస్ట్రారు ఒక రిజిస్టరులో నమోదు చెయ్యాలి. కంప్యూటర్ వంటి యంత్రం ఉంటే అందులో చేర్చాలి.

ఏదేని సొసైటీని రిజిస్టరు చేయుటకు రిజిస్ట్రారు నిరాకరించితే - నిరాకరించినట్లు ఆర్డరు పంపిన తేదీ లగాయతు 60 (అరవై) రోజులలో రిజిస్ట్రార్ జనరల్‌కు అప్పీలు చేసికొనవచ్చును. ఆయా సమయములలో గవర్నమెంటుచే నిర్ణయింపబడిన ఫీజు చెల్లించి, అప్పీలు దాఖలు చెయ్యాలి.

ఈ చట్టంలో చెప్పిన ప్రకారం అన్ని నియమాలను పాటించి, ఏదైనా సొసైటీ రిజిస్ట్రేషన్ నిమిత్తం రిజిస్ట్రారు వద్ద దాఖలు చేస్తే, అందుపై రిజిస్ట్రారు 60 రోజుల వరకు ఏ ఆర్డరు వేయకపోతే సదరు సొసైటీ రిజిస్టరీ అయినట్లే భావించి, రిజిస్ట్రారు సదరు సొసైటీకి సర్టిఫికేటు ఇవ్వాలి.

8. Amendment of Memorandum and Bye-Lays :-

(1) By a "Special Resolution" a society may alter the provisions of the memorandum with respect to, --

(a) Change of objectives of the society;

(b) to amalgamate itself with any other society; or

(c) to divide itself into two or more societies.

(2) Subject to the provisions of this Act, and the conditions contained in its memorandum, a society may, by an ordinary resolution passed by not less than 1/2 (half) of the members present and voting alter its Bye-Laws.

(3) Any alteration of the memorandum of the society shall not be valid unless such alteration is registered under this Act.

(4) If any alteration of the memorandum is filed with the Registerer and if they are not contrary to the provisions of this Act, He shall register the same and shall certify the registration of such alteration under his hand and seal within thirty days from the date of receipt of the resolution. The certificate shall be conclusive evidence that all the requirements of this Act with respect to the alteration and the certification thereof have been complied with and henceforth the memorandum as so altered shall be the memorandum of the society.

(5) Every alteration in the bye-laws of the society should be sent to the Registrar and he shall take it on record if it is not contrary to the provisions of this Act.

వ్యాఖ్య

ఏదేని సొసైటీ తన ఉద్దేశ్యములను, ఆశయములను మార్చుకోదలచినను లేదా మరే యితర సొసైటీతోనైనా ఐక్యము పొందదలచినను (amalgamation) లేదా అదే సొసైటీ రెండు అంతకు మించిన సొసైటీలుగా విభజించబడవలెనని ఉద్దేశించినను సదరు సొసైటీ యొక్క మెమోరాండం ఆఫ్ ఎసోసియేషన్‌ను స్పెషల్ రిజల్యూషనుతో ఆమోదిందించబడిన తరువాత ఆ మార్పును ఆ Memorandum లో చేర్పవచ్చును.

స్పెషల్ రిజల్యూషన్ అంటే ఏమిటో గమనించేం కద! పదునాల్గు రోజులు గడువు ఇస్తూ స్పెషల్ సమావేశం ఏర్పాటుచేసి, నోటీసు ఇచ్చి మొత్తం సొసైటీ

సభ్యులలో మెజారిటీ సభ్యుల ఆమోదం పొంది - అదియును సమావేశమునకు హాజరయి ఓటింగులో పాల్గొనిన సభ్యులలో అయిదింట మూడు వంతుల మెజారిటీతో ఆ తీర్మానం ఆమోదించబడితే దానిని స్పెషల్ రిజల్యూషన్ అంటారు. పైన చెప్పబడిన అంశములు తీవ్రస్థాయికి చెందినవి కావున వాటిని ఆమోదించుటకు స్పెషల్ రిజల్యూషన్ అవసరం అని తెలుసుకోవాలి.

ఈ చట్టంలో చెప్పబడిన దానికి లోబడియుండి మొత్తం సభ్యులలో 1/2వ వంతుకు మించిన మెజారిటీతో ఏదేని తీర్మానం ఆమోదించబడితే తద్వారా ఆ సొసైటీ యొక్క Bye-Laws ను మార్పు చేయవచ్చును. అయితే అట్టి తీర్మానం సదరు సొసైటీ యొక్క Memorandum లోని conditions కు వ్యతిరేకంగా ఉండరాదు.

ఈ చట్టం క్రింద రిజిస్టరీ కాబడితే తప్ప ఏ సొసైటీ యొక్క మెమోరాడంకు చేసిన మార్పున్ను చెల్లనేరదు.

సొసైటీ యొక్క మెమోరాండంకు చేసిన మార్పును రిజిస్ట్రారు వద్ద ఫైల్ చేయాలి - సదరు మార్పు ఈ చట్టములోని ఏ అంశములకు వ్యతిరేకంగా లేకపోతే సదరు తీర్మానం అందిన 30 రోజులలోగా రిజిస్ట్రారు ఆ మార్పులను రిజిస్టరీ చేసిన సందరు సొసైటీకి తన సీలు సంతకంతో సర్టిఫై చేసి పంపాలి. అట్లీయబడిన సర్టిఫికేట్ అన్ని విధాల సాక్ష్యాధారముగ ఉండగలదు. అప్పటి నుండి మార్పు చెందిన సర్టిఫికేటే అన్ని విధాల ఉపయోగపడగలదు.

ఏదేని సొసైటీ Bye-Laws కి చేసిన మార్పులను రిజిస్ట్రారుకి పంపాలి. సదరు మార్పులు Act కి వ్యతిరేకంగా లేకపోతే వాటిని రికార్డులోనికి రిజిస్ట్రారు తీసుకోవాలి.

9. Filing of Annual List :-

Every year the society shall, within fifteen days from the date of which the General Body Meeting was held, furnish a list to be Registrar of Societies which shall contain the names and addresses of the members of the Managing Committee and Officers entrusted with the management of the affairs of the society.

వ్యాఖ్య

ప్రతి సంవత్సరం ప్రతి సొసైటీయున్ను - సర్వసభ్య సమావేశం అయిన 15 రోజులలోగా సదరు సొసైటీ యొక్క యాజమాన్యం (Management) ఎవరికి అప్పగించబడినదో వారి పేర్లు - ఎడ్రస్సులున్ను; మేనేజింగు కమిటీ సభ్యులందరి పేర్లు ఎడ్రస్సులున్ను సొసైటీల రిజిస్ట్రారుకు పంపాలి.

★

CHAPTER - III

MANAGEMENT AND ADMINISTRATION

10. Registered Office of Society :-

(1) A society shall, as from the day on which it begins functioning or as from the twenty-eight day after the date of its registration whichever is earlier have a registered office at any place in the district in which it is registered and to which all communications and notices may be addressed. Notice of the location of the registered office and of every change therein shall be given within twenty-eight days after the date of its registration or after the date of the change, as the case may be, to the Registrar, who shall record the same in the certificate of registration.

(2) Any change of its registered office to a place outside the district in which it is registered, shall be intimated to the Registrars of both the Districts.

(3) Every society shall display its name outside its office premises in a conspicuous position in legible characters on its seal.

వ్యాఖ్య

ప్రతి ఒక్క సొసైటీయున్ను, అది పనిచేయుట ప్రారంభించిన తేదీ నుండిగాని, లేదా రిజిస్ట్రేషన్ అయిన 28 రోజులలోగాని రిజిస్టర్డు ఆఫీసును కలిగియుండాలి. ఈ రెండు తేదీలలో ఏదీ ముందైతే ఆ తేదీ నుండి రిజిస్టర్డు ఆఫీసు ఉండాలి. సదరు ఆఫీసు పూర్తి ఎడ్రస్సు రిజిస్ట్రారుకు పంపాలి. అది ఏ జిల్లా పరిధి యొక్క గ్రామంలో ఉంటే ఆ జిల్లా రిజిస్ట్రారుకు పంపాలి. అందులో ఏదేని మార్పు జరిగితే సదరు మార్పును 28 రోజులలోగా రిజిస్ట్రారుకు తెలియజెయ్యాలి. ఆ మార్పును రిజిస్ట్రారు ఆ సొసైటీ యొక్క రిజిస్ట్రేషను సర్టిఫికేటులో వ్రాయాలి. సదరు సొసైటీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు ఎడ్రస్సు - సమాచారములను అందజేయుటకు వీలు కలిగేటట్లుండాలి.

రిజిస్టర్డు ఆఫీసు యొక్క మార్పు ఏ జిల్లాలో రిజిస్టర్ అయినదో దాని కంటె వేరుగా ఉన్న మరియొక జిల్లాలో ఉంటే ఆ రెండు జిల్లాల రిజిస్ట్రారులకు సదరు మార్పు గురించి తెలియజెయ్యాలి.

ప్రతి సొసైటీయున్ను ఆ సొసైటీ పేరును రిజిస్టర్డు ఆఫీసుకు బయట స్పష్టంగా కనిపించేటట్లు అక్కడి వాడుక భాషలో వ్రాయించి అతికించాలి.

ప్రతి సొసైటీయున్ను తన పేరును స్పష్టంగా కనబడేటట్లు సొసైటీ సీలులో వ్రాయించాలి.

సొసైటీ ముఖ్యమైన మార్పు ఏది చేసినా వారి రిజిస్ట్రారుకు తెలియపరచాలని తెలుసుకోవాలి. సొసైటీ పేరు ప్రత్యక్షంగా కనిపించాలి.

11. Register of Members :-

Every society shall keep a register of members and enter therein the following particulars, namely

(a) the name and address and the occupation, if any, of each members

(b) the date on which the name of each person was entered in the register as member;

(c) the date on which any person ceased to be a member; and

(d) the specimen signatures of the members.

వ్యాఖ్య

ప్రతిఒక్క సొసైటీయున్ను ఆ సొసైటీ యొక్క మెంబర్లకు సంబంధించిన రిజిస్టరును Maintain చెయ్యాలి. అందు ఈ క్రింది వివరములు వ్రాయాలి.

ప్రతి మెంబరు యొక్క పేరు, ఎడ్రస్సు, వృత్తిని సూచించు వివరాలు, మెంబరుగా ఏ తేదీన రిజిస్టరులో వ్రాయబడెనో ఆ వివరములు; ఏదేని మెంబరు ఏ తేదీ నుండి మెంబరు కాకుండా పోయెనో ఆ వివరములున్ను; మెంబర్ల సంతకాలు, నమూనాలు ఆ రిజిస్టర్లో వ్రాయాలి.

ఇదియొక్క ముఖ్యమైన రికార్డు. సొసైటీ యొక్క మెంబర్‌షిప్పు వివరాలన్ని అందులో చేర్చబడి ఉంటాయి.

12. Accounts and Records :-

Every society shall keep at its office, the following accounts, records, and documents; namely :-

(a) a copy of this Act with up-to-date amendments incorporated;

(b) a copy of it's registered memorandum alongwith up-to-date bye-laws with amendments made from time to time;

(c) the minutes book;

(d) accounts of all sums of money recieved and expended by the society and their respective purposes;

(e) accounts of all purchases and sales of goods by the society;

(f) accounts of all assets and liabilities of the society;

(g) an up-to-date register and a list of all members with voting rights for the current year prepared within thirty days of the closureof the society's financial year;

(h) copies of the audit report, and if any, and compliance reports theiron; and

(i) all such other accounts, records and documents as may be required by this Act.

వ్యాఖ్య

ప్రతిఒక్క సొసైటీయున్ను ఈ క్రింద చెప్పబడిన ఎకౌంట్లు, రికార్డ్సు, డాక్యుమెంట్సును సొసైటీ ఆఫీసులో ఉంచాలి.

(a) ఈ చట్టము యొక్క ఒక కాపీని ఉంచుకోవాలి. అప్పుడప్పుడు చట్టానికి వచ్చే సవరణలతో కూడిన కాపీ ఉండాలి.

(b) ఆ సొసైటీ యొక్క రిజిస్టర్ కాబడిన ఆధునికమైన మెమోరాండం ఆఫ్ సొసైటీయున్ను, Bye-Laws యున్ను ఉంచాలి. ఎప్పటికప్పుడు వచ్చే సవరణలతో కూడిన కాపీనే ఉంచాలి.

(c) Minutes పుస్తకం ఉండాలి.

(d) సొసైటీకి వచ్చిన జమలు, చేయబడిన ఖర్చు - ఎందుకు ఖర్చు చేయబడినదో ఆ వివరములతో ఎకౌంటు పుస్తకాలు వ్రాస్తూ ఉండాలి. ఆ ఎకౌంటు పుస్తకాలు సొసైటీ ఆఫీసులో ఉండాలి.

(e) సొసైటీ కొనుగోలు చేసిన వస్తువులు - విక్రయించిన వస్తువుల ఎకౌంట్లు -

(f) సొసైటీ యొక్క ఆస్తి - అప్పులు, బాధ్యతలను సూచించు ఎకౌంట్సున్ను;

(g) సొసైటీ యొక్క ఆర్థిక సంవత్సరం (Financial year) ముగిసే 30 రోజులలోపుగా ఆ సొసైటీలో వోటింగు హక్కుగల మెంబర్లందరి యొక్క వివరాలను చూపించే రిజిస్టరును ప్రతి సొసైటీ తయారుచేసి పెట్టాలి.

(h) ఆడిట్ రిపోర్టు కాపీలను - ఆడిటర్లు సూచన మేరకు పూర్తి చేయబడిన పనుల వివరాలను కూడా ఉంచాలి.

(i) ఈ చట్టంలో సూచించిన మేరకు ఇతరములైన ఎకౌంట్లను, రికార్డులనరు, డాక్యుమెంట్లను కూడా ప్రతి సొసైటీ తన రిజిస్టర్డు ఆఫీసులో పదిలపరచి, క్రమ ప్రకారం వ్రాస్తూ - వ్రాయించుతూ ఉండాలి.

13. Inspection of Register of members of a Society :-

The Register of members shall be kept open during the business hours subject to such reasonable restrictions as the bye-lays of the society may specify.

వ్యాఖ్య

ఏదేని సొసైటీ తన Bye-Lays లో చెప్పబడిన సామాన్య అభ్యంతరాలకు లోబరచి ప్రతి సొసైటీయున్ను తన మెంబర్ల వివరాలను సూచించే రిజిస్టరును సొసైటీ ఆఫీసులో బహిరంగముగా ఉంచవలెను. ఆఫీసు పనిచేయు వేళలు అనగా సర్వ సాధారణంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆఫీసు సమయం అని నిర్ధారణ చేయబడింది. ఆ సమయంలో ఆ సొసైటీ యొక్క మెంబరు షిప్పు రిజిస్టరు పరిశీలన నిమిత్తం బహిరంగంముగ ఉంచాలని అర్థం.

14. Committee of the Society :-

(1) Every society shall elect a Committee, consisting of not less than three members of the society, by a resolution passed by a majority of the members present and entitled to vote at an annual general body meeting of the society helped under Sec. 20.

(2) The term of the Committee or of its members so elected shall be a period not exceeding six years as may be specified in the bye-laws;

Provided that a member who has completed a term as an elected member is eligible for re-election as a member of Committee, if the bye-lays so permit.

(3) Every Society shall maintain a register showing the names, addresses and occupations of the persons who are members of the Committee and shall file with the Registrar, --

(i) a copy of the register within a period of fourteen days from the date of election of the members of the first Committee; and

(ii) a notice of every change in the members of the Committee within a period of fourteen days from the date of such change.

వ్యాఖ్య

సొసైటీ యొక్క కమిటీ : ఇందులో 20వ సెక్షనులో చెప్పబడిన ప్రకారం ప్రతి సొసైటీయున్ను వోటువేయు హక్కుగల సొసైటీ మెంబర్ల నుండి కనీసం ముగ్గురు కమిటీ మెంబర్లను ఎన్నుకోవాలి. ఆ సొసైటీ యొక్క Bye-Laws ననుసరించి మెజారిటీ ఓటతో ఆ కమిటీని ఎన్నుకుని - ఎన్నుకున్నట్లు తీర్మానించాలి. సదరు సర్వసభ్య సమావేశంకు హాజరై, వోటువేయు హక్కుగల మెంబర్లే మెజారిటీ ఓటుతో కమిటీ మెంబర్లను ఎన్నుకోవాలి.

ఆ ప్రకారం ఎన్నుకోబడిన కమిటీ మెంబర్ల పదవీ కాలం ఆరు సంవత్సరములకు మించి యుండరాదు. ఈ గడువు ఆ సొసైటీ యొక్క Bye-Laws కు లోబడి యుండును.

Bye-Laws ఆమోదిస్తే ఒక Term పూర్తి చేసిన మెంబరు తిరిగి కమిటీలోనికి ఎన్నుకోబడవచ్చును.

ప్రతి సొసైటీయున్ను ఆ సొసైటీ కమిటీ మెంబర్లకు సంబంధించిన వివరాలు చూపించి రిజిస్టరు వ్రాయాలి - ఉంచాలి. ఆ వివరాలను రిజిస్ట్రారుకు పంపాలి.

తొలిసారిగా ఎన్నికకాబడిన కమిటీ యొక్క మెంబర్ల ఎడ్రస్సులు, వృత్తులు, ఇతర వివరాలను రిజిస్ట్రారుకు ఎన్నిక జరిగిన 14 రోజులలోగా పంపించాలి.

కమిటీ మెంబర్లలో ఏదైనా మార్పు వస్తే వచ్చిన 14 రోజులలోగా సదరు మార్పును రిజిస్ట్రారుకు తెలియజేయాలి.

15. Disqualification of Members of the Committee :-

A person shall be disqualified for appointment as a member of the Committee of a Society under this Act if, on the date of such appointment, he is -

(a) not a major;

(b) of unsound mind and stands so declared by a competent Court;

(c) an applicant to be adjudicated as an insolvent or is an undischarged insolvent;

(d) convicted of an offence involving moral turpitude or sentenced by a criminal court to a fine of not less than rupees one thousand or to imprisonment for a period of not less than six months; and

(e) disqualified for such appointment by an order of a Court.

వ్యాఖ్య

ఏదేని సొసైటీకి చెందిన కమిటీ మెంబరు ఈ చట్టం ప్రకారం ఈ క్రింద వ్రాయబడిన అనర్హతలుంటే, ఆ కమిటీ మెంబరుగా ఉండుటకు అనర్హుడు అగును;

కమిటీ మెంబరుగా ఉండుటకు అనర్హతలు :

కమిటీ మెంబరుగా Appointment అయిన నాటికి మేజరు కాకపోతే అనర్హుడే. 18 సంవత్సరముల వయసు నిండితే స్త్రీకైనా, పురుషునికైనా మోజారిటీ వచ్చినట్లే, అంత వరకు మైనరు.

మతిభ్రష్టుడై యుండి, ఆ రీతిగా ఉన్నట్లు Competent కోర్టు ధృవీకరిస్తే అట్టి ఆసామి అనర్హుడే అవుతాడు.

దివాలా తీసినట్లు ధృవీకరించమని కోర్టులో దరఖాస్తు చేసిన వ్యక్తియు - దివాలా వ్యవహారము పరిష్కారం అయినట్లు ధృవీకరింపబడని ఆసామీయున్ను సొసైటీ కమిటీ మెంబరుగా ఉండుటకు అర్హత కోల్పోవుదురు.

నీతి బాహ్యమైన నేరం చేసినట్లు ఋజువై, వెయ్యి రూపాయలకు తక్కువకాని జరిమానాయున్ను, ఆరు నెలలకు తక్కువకాని జైలు శిక్ష Competent కోర్టుచే విధింపబడిన నేరస్థుడు - ఏదైనా సొసైటీ కమిటీ సభ్యుడుగా ఉండుటకు అనర్హుడు.

అంతేకాక అటువంటి కమిటీ మెంబరుగా ఉండుటకు అర్హుడు కాడని ఏదేని కోర్టు ఆర్డరు వేసినచో అట్టి ఆసామీయున్ను అనర్హుడే.

అనగా పర్యవసానం ఏమిటంటే ఏదేని సొసైటీ కమిటీకి సభ్యుడుగా ఉండుటకు మైనర్లు - మతి భ్రష్టులు, దివాలా తీసిన ఆసామీలు, శిక్షకు గురియైన నేరగాళ్ళు, కోర్టుచే అనర్హుడని ధృవీకరింపబడిన ఆసామీలు అర్హులు కారు. పైన చెప్పబడిన వాటిలో ఏ ఒక్క అనర్హత ఉన్నా, ఆ వ్యక్తి సొసైటీ యొక్క కమిటీలో మెంబరుగా ఉండుటకు అర్హుడు కాడు.

దివాలా తీసిన ఆసామీ అంటే ఏ వ్యక్తి యొక్క అప్పులు, ఆస్తిని మించియున్నవో అట్టి ఆసామీ అని తెలుసుకోవాలి.

16. Supply of Copies of Bye-Lays :-

Every Society shall, deliver a copy of its Bye-Laws, of each member of the society at the time of admission.

వ్యాఖ్య

ఏదేని సొసైటీ ఎవరినైనా మెంబరుగా చేర్చుకొనినప్పుడు అట్టి ఆసామీకి ఆ సొసైటీ యొక్క Bye-Laws కాపీని ఒకటి ఈయవలెను.

అనగా తానే సొసైటీలో మెంబరుగా చేరెనో ఆ సొసైటీ యొక్క వ్యవహారములన్నియు మెంబరుకు తెలియుటకిది ఉద్ధేశింపబడినది.

17. Supply of Copies of Balance Sheet etc., :-

Every society shall supply to every member a copy of the balance sheet or a statement of accounts together with the auditor's report at its annual general body meeting, if not supplied in advance.

వ్యాఖ్య

ప్రతి సొసైటీయున్ను, వార్షిక, సర్వసభ్య సమావేశములో ప్రతి మెంబరుకు, అంతకు ముందుగా అందజేసియుండకపోతే సదరు సొసైటీ యొక్క Balance Sheetగాని, లేదా Statement of accounts ఆడిట్ రిపోర్టుతో కలిపి అందజెయ్యాలి.

సొసైటీ యొక్క ఆర్థిక పరిస్థితి Balance Shéet లో తెలియజేయబడుతుంది. కావున దానిని గాని, లేదా, కాపీ ఆఫ్ ఎకౌంట్స్‌నుగాని ప్రతి మెంబరుకు వార్షిక సర్వసభ్య సమావేశములో అందజెయ్యాలి. దానితో బాటు ఆడిటర్ ఇచ్చిన రిపోర్టును కూడా జతపరచి ఇవ్వాలి.

18. Society to be a Body Corporate :-

The registration of society shall render it a body corporate by the name under which it is registered having perpetual succession and a common seal. The Society shall be entitled to acquire, hold and dispose of property, to enter into contracts, to institute and defend suits and other legal proceedings and to do all other things necessary for the further ace of the aim for which it was constituted.

వ్యాఖ్య

ఏదేని సొసైటీ రిజిష్టరీ కాబడితే అప్పటి నుండియు సదరు సొసైటీ యొక్క Status ఏమనగా శాశ్వతమైన వారసత్వము (Perpetual Succession), Common Seal (సామాన్యమైన మొహరు) కలిగి ప్రత్యేకమైన సంస్థగా పరిగణింపబడుతుంది.

దాని ఫలితమేమనగా సదరు సొసైటీ ఆ పేరుతో ఆస్తులు సంపాదించవచ్చును - అనుభవించవచ్చును. అమ్మివేయవచ్చును. అనగా క్రయ పరచవచ్చును. అంతేకాక సొసైటీ పేరుతో కాంట్రాక్టులు చేసికొనవచ్చును. సొసైటీ పేరుతో కోర్టు వ్యవహారములు అనగా దావాలు వేయుట - వేసిన దావాలను defend చేయుట కూడా జరిపించవచ్చును. సొసైటీ యొక్క అభివృద్ధి నిమిత్తం అన్ని వ్యవహారములను సొసైటీ పేరుతో జరిగించుచుండవచ్చును.

ఈ చట్టాన్ని అనుసరించి రిజిస్ట్రేషను అయిన సొసైటీకి ఒక ప్రత్యేకవ్యవస్థ ఏర్పడును. సొసైటీకి ఎన్నుకోబడిన Office - Bearers కమిటీ మెంబర్లు మారుతున్నను సొసైటీ మారదు - అది శాశ్వతంగా ఉంటుంది. నూతన Office - Bearers తో కమిటీ మెంబర్లతో వ్యవహరించడాన్ని Perpetual Succession అంటారు - ప్రతి సొసైటీకి ఒక మొహరు (Common Seal) కూడా ఉండాలి. అంతటి నుండి సొసైటీ Bye-Laws కి లోబడి Contracts లోనికి ప్రవేశించవచ్చును. సొసైటీ పేరుతో కోర్టులలో వ్యాజ్యములు వేయుటగాని - వేసిన వాటిని Defend చేయుటగాని చేయవచ్చును. అట్టి వ్యవహారములలో సొసైటీ పేరు వ్రాసి, Representted by its President of its Secretary అని Office bearer పేరు - తండ్రి పేరు - వృత్తి - Address వ్రాయాలి. సొసైటీకి ఒక ప్రత్యేకత ఏర్పడుతుంది.

19. Legal Proceedings :-

(1) The Committee or any officer of the Society authorized in this behalf by its bye-laws, may bring or defend any action or other legal proceeding touching or concerning any property or any right or claim of the society and may sue and to be sued in his name.

(2) Any action or legal proceeding shall not abate or be discontinued by the death; resignation or removal from office of any member of the society after the Commencement of the proceeding.

వ్యాఖ్య

ఏదేని సొసైటీ యొక్క కమిటీగాని - ఆ సొసైటీ యొక్క bye-laws ద్వారా అధికారం పొందిన Office bearer గాని సదరు సొసైటీ యొక్క ఆస్తికి, హక్కులకు సంబంధించిన వ్యవహారముల గురించి కోర్టులో సొసైటీ పేరుతో వాజ్యము వేయవచ్చును. ఎవరైనా వేసిన వాజ్యమును defend చేయవచ్చును.

ఏదేని వ్యవహారము కోర్టులో ప్రారంభింపబడి పెండింగుగా ఉన్న కాలములో సదరు సొసైటీ యొక్క మెంబరు చనిపోయినను - తన పదవికి రాజీనామా చేసినను, తొలగింపబడినను అంతమాత్రాన ఆ దావాగాని వ్యవహారముగాని abate అవదు, సమసిపోదు - మరియొక Office bearer ను పార్టీగా చేర్పించి వ్యవహారం పరిష్కరించుకొనవచ్చును.

18వ సెక్షను వ్రాయబడిన వ్యాఖ్యలో ఈ అంశము కూడా వ్రాయబడినది.

సొసైటీకి ప్రత్యేకమైన హోదా యుండును. ఆ సొసైటీని Represent చేయుటకు, Bye-Laws లో చెప్పబడిన ప్రకారం - President గాని, సెక్రటరీగాని, మరే Office Bearer గాని ఆ వ్యవహారం చక్కదిద్దవచ్చును.

ఏదేని కమిటీ మెంబరు యొక్క మృతిగాని - రాజీనామాగాని - తొలగింపుగాని - పెండింగుగా ఉన్న వ్యవహారముల పరిష్కారముకు ఆటంకము కలిగించవు.

20. Meetings :-

(1) The bye-laws of the society shall specify the frequency and the manner in which the meetings of the Committee and General Body shall be held, so however that the Committee shall meet atleast once in every three months and the General Body shall meet atleast once in a year.

(2) The Committee shall convene a General Body meeting within thirty days of receipt of a requisition for convening a meeting signed by atleast one third of the members of the society or as provided in the bye-laws and any such requisition shall contain the proposed agenda and the reasons for such meeting.

(3) Every society shall record in the minutes book, the minutes of all proceedings of every General Body meeting and also every meeting of its Committee.

(4) Such minutes shall be communicated to all the members invited for the meeting within thirty (days of the conclusion of the meeting.)

(5) The minutes so recorded shall be signed by the person who chaired the said meeting.

వ్యాఖ్య

ప్రతి సొసైటీ యొక్క Bye-Laws లోను ఆ సొసైటీ యొక్క కమిటీ సమావేశములు - సర్వసభ్య సమావేశములు ఎప్పుడెప్పుడు జరుగుచుండవలెనో స్పష్టంగా వ్రాయించాలి. ఏది ఎటులున్నను సొసైటీ యొక్క కమిటీ మూడు నెలలకొక పర్యాయం అయినా సమావేశం అవ్వాలి. ఏడాదికి ఒక పర్యాయం అయినా సర్వసభ్య సమావేశం ఏర్పాటు చెయ్యాలి.

ఏదేని సొసైటీ యొక్క మొత్తం సభ్యులలో మూడింట ఒక వంతు సభ్యులు తమ సంతకాలతో ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేయవలెనని సొసైటీ యొక్క కమిటీని కోరుచు దరఖాస్తు (Requisition) ఇస్తే సదరు దరఖాస్తు అందిన 30 రోజుల లోగా సదరు కమిటీ సర్వసభ్య సమావేశం (General Body) ఏర్పాటు చెయ్యాలి. అయితే సదరు సమావేశం ఏర్పాటు చేయమని కోరుటకు కారణాలేమిటో, సదరు సమావేశానికి Agenda ఏమిటో ఆ దరఖాస్తులో వ్రాయాలి.

ప్రతి సొసైటీయున్ను సదరు సొసైటీ యొక్క సమావేశములకు సంబంధించిన Minutes ను రిజిస్టరులో రికార్డు చెయ్యాలి. కమిటీ సమావేశముల యొక్కయు, సర్వసభ్య సమావేశము యొక్క Minutes ను ఆ పుస్తకంలో (Minutes Book) వ్రాయాలి.

సొసైటీ యొక్క ఏ సమావేశమునకైనను ఆహ్వానింపబడిన సభ్యులందరికి ఆ సమావేశము యొక్క Minutes ను - సమావేశం జరిగిన 30 రోజులలోగా పంపవలెను.

ఏ సమావేశము యొక్క Minutes నైనను Minutes పుస్తకంలో వ్రాసి, అధ్యక్షత వహించిన వ్యక్తి సంతకం చెయ్యాలి.

కమిటీ మీటింగులు తరుచుగా జరుగుతూ ఉండాలి. సర్వసభ్య సమావేశం సంవత్సరానికి ఒక పర్యాయం అయినా ఏర్పాటు చెయ్యాలి. అట్టి సమావేశంలో Balance Sheet, ఆడిట్ రిపోర్టు కాపీలను సభ్యులందరికి అందజెయ్యాలి. ఇవికాక ప్రత్యేక సమావేశం ఏర్పాటు నిమిత్తం మొత్తం సభ్యులలో మూడవ వంతు వారు కోరితే అది అందిన 30 రోజులలోగా ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చెయ్యాలి.

ఏ మీటింగు జరిగినా దాని యొక్క Minutes ను - Minutes Book లో వ్రాసి అధ్యక్షత వహించిన వ్యక్తి సంతకం చెయ్యాలి.

సమావేశాలు జరిగిన 30 రోజులలోగా వాటి Minutes ని సభకు ఆహ్వానింపబడిన మెంబర్లందరికి పంపాలి.

21. Amalgamation and Division of Societies :-

(1) Any two or more societies may, by a resolution of both or all such societies, and confirmed by a like resolution at a second meeting of both or all such societies, convenred after an interval of one month after the first meeting, get amalgamated into one society with or without any dissolution or division of the funds of any of the societies with intimation to the Registrar.

(2) Any society may, by a special resolution divide itself into two or more societies. Such resolution shall contain proposals for the division of the assets and liabilities of the society among, the new societies into which it is proposed to divide itself and may specify the area of operation of and the members, who will constitute each of the new societies.

(3) An amalgamation or division in pursuance of this section shall not prejudice any right of a creditor of any society which was a party to such amalgamation or division.

వ్యాఖ్య

సొసైటీల మేళవింపు (కలయిక) విభజన (division) ఎలా చెయ్యాలో ఈ సెక్షనులో సూచించబడింది. రెండుగాని, అంతకు మించిన సంఖ్యలో గల సొసైటీలు అన్ని సొసైటీల మెంబర్లు స్పెషల్ రిజల్యూషన్ ఆమోదించడం ద్వారా - అనగా అవి అన్నియు కలసి ఒకే సొసైటీగా (amalgamate) చేయబడుటకు ఆమోదించుతూ తీర్మానించి - ఆవిధమైన మొదటి సమావేశం అనంతరం ఒక నెలకు తక్కు కాకుండా వ్యవధానం యిచ్చి రెండవ మీటింగులో మొదటి మీటింగు యొక్క తీర్మానమును ఖరారు చేస్తూ తరిగి తీర్మానించడం ద్వారా రెండుగాని, అంతకు మించిన సొసైటీలు కలిసి ఒకే సొసైటీగా మార్పు చెందవచ్చును. అయితే అట్టికలయిక సంభవించెడి funds యొక్క విభజనతోగాని, అది లేనిదేగాని ఆ సొసైటీలు కలసి పోవచ్చును. అయితే ఈ కలయిక వ్యవహర మంతయు రిజిస్ట్రారుకు తెలియపరచాలి.

ఏదేని ఒక సొసైటీ స్పెషల్ తీర్మానం ఆమోదించడం ద్వారా రెండింటి క్రిందగాని లేదాఇంకను ఎక్కువ సంఖ్యలోగాని విడిపోవచ్చును. అయితే అట్టి తీర్మానంలో సదరు సొసైటీల యొక్క ఆస్తులను - అప్పులను ఎటుల విడదీయవలెనో అది కూడా అందు సూచించవలెను, అయితే క్రొత్తగా ఆవిర్భవించిన సొసైటీల మెంబర్లు

ఎవరెవరో, వాటి కార్యాచరణ పరిధి ఎంతవరకో సూచించాలి. ఈ సెక్షను ద్వారా మేళవింపు పొందిన సొసైటీల యొక్కగాని, లేదా విభజనకు గురియైన సొసైటీల యొక్క ఋణదాతకు (Creditor) సంబంధించినంత వరకు వానికిగల హక్కులకు భంగము కలుగజేయవు.

22. Register of Mortgages and Charges :-

(1) Every Society shall keep at its registered office, a register of mortgages and charges and enter therein all mortgages or charges affecting the property of the society and such other particulars of the mortgages as may be specified in the bye-laws.

(2) The register of mortgages and charges kept in pursuance of subsection (1) and copies of instruments creating mortgages or charges shall, subject to such reasonable restrictions as the society may impose, be kept at the registered office of the society and be open during business hours to the inspection of any members or creditor of the society without payment of any fee therefor.

వ్యాఖ్య

ప్రతి సొసైటీయున్ను - ఆ సొసైటీకి సంబంధించిన ఆస్తుల యొక్క తనఖాలకు గాని, హామీలకుగాని సంబంధించిన వివరములతో కూడిన రిజిస్టరును సదరు సొసైటీ యొక్క రిజిస్టరు ఆఫీసులో ఉంచి, ఎప్పటికప్పుడు వాటి వివరాలను ఆ రిజిస్టరులో వ్రాయాలి. Bye-Laws లో చెప్పబడిన ప్రకారం వివరములన్నిటిని ఆ రిజిస్టరులో వ్రాయాలి.

పైన చెప్పబడిన ప్రకారం వ్రాయబడిన తనఖాలు - హామీల రిజిస్టరును - తనఖా పత్రముల కాపీలను సొసైటీ రిజిస్టర్డు ఆఫీసులో ఉంచి, మెంబర్లు కోరినపుడు Office hours లో వారిని పరిశీలించుటకు అనుమతించాలి. ఈ పరిశీలన తనఖాపై అప్పు Creditor ను - సొసైటీ మెంబర్లను ఎట్టి ఫీజు వసూలు చేయకుండా అనుమతించాలి. పైన వ్రాయబడిన దస్తావేజుల యొక్కయు - రిజిస్టరు యొక్క పరిశీలన కూడా న్యాయమైన అభ్యంతరాలకు లోబడి ఉంటుందని తెలుసుకోవాలి.

★

CHAPTER - IV

DISPUTES, DISSOLUTION AND WINDING-UP

23. Dispute Regarding Management :-

In the event of any dispute arising among the Committee or the members of the society, in respect of any matter relating to the affairs of the society, any member of the society may proceed with the dispute under the provisions of the Arbitration and Conciliation Act, 1996, (Central Act 26 of 1996) or may file an application in the District Court concerned and the said Court shall after necessary inquiry pass such order as it may deem fit.

వ్యాఖ్య

ఏదేని సొసైటీ యొక్క వ్యవహారములకు సంబంధించి తగవులు కమిటీ మెంబర్ల మధ్యగాని, లేదా సొసైటీ మెంబర్ల మధ్యగాని తలయెత్తితే; సొసైటీ యొక్క ఏ మెంబరైనను ఆ తగవును Arbitration and Conciliation (Central Act 26 of 1996) లోని నిబంధనల ప్రకారం దరఖాస్తు దాఖలు చేసి, విచారణ జరిపించి పరిష్కరింపజేసుకొనవచ్చును. లేదా సదరు సొసైటీ ఏ జిల్లా పరిధిలో ఉన్నదో ఆ జిల్లా కోర్టులో అప్లికేషను దాఖలు చేసి, విచారణ జరిపించి పరిష్కరించుకోవచ్చును. పెద్ద మనిషి తీర్పా? లేక జిల్లా జడ్జి తీర్పా? ఏది కావాలో తేల్చుకోవలసిన బాధ్యత మెంబరుకే వదలి వేయబడినది. Choice మెంబరుకే ఈయబడినది. సదరు జిల్లా కోర్టు ఆ దరఖాస్తుపై విచారణ జరిపించి, తమకు ఉచితమని తోచిన ఆర్డరు వేయవచ్చును.

24. Dissolution of Society and Adjustment of its Affairs :

(1) A Society may, by passing a special resolution, determine that it shall be dissolved of and thereupon, with prior intimation to the Registrar, it shall be dissolved at the time specified in the resolution and all the necessary steps shall be taken for the disposal and settlement of the property of the society, and its claims and liabilities according to the bye-laws, if any, of the society, and if there are no bye-laws to this effect in the manner as the General Body may find it despondent :

Provided that in the event of any dispute arising among the members of the Committee or the members of the society, the adjustment of its affairs shall be referred to the Court and the Court shall make such order in the matter including appointment of liquidator as it deems fit:

Provided further that if the Central Government or any State Government is a member of, or a contributory to any society registered under this Act, such society shall not be dissolved without the consent of the Government concerned.

(2) A society dissolved under this section shall file with the Registrar a full report showing as to how the property has been disposed of.

వ్యాఖ్య

ఏదేని సొసైటీ మూసివేయాలని, రద్దు చేయాలని (dissolve చెయ్యాలని) నిర్ణయానికి వస్తే అందునిమిత్తం ఒక స్పెషల్ తీర్మానం ఆమోదించి, రిజిస్ట్రారుకు పంపాలి. తరువాత తీర్మానరంలో నిర్ణయించిన గడువులో సొసైటీని మూసివేయవచ్చును. తరువాత సొసైటీ యొక్క అప్పులు - ఆస్తులను Bye-Laws లో చెప్పిన ప్రకారం తీర్చివేసి, పరిష్కరించాలి. ఇందు నిమిత్తం Bye-Laws లో ఏదైనా Provision లేకపోతే వీటిని గురించి సర్వసభ్య సమావేశం ఏవిధంగా తీర్మానించితే అదే విధంగా పరిష్కరించాలి.

అయితే సొసైటీ వ్యవహారముల పరిష్కారం విషయంలో కమిటీ మెంబర్ల మధ్యగాని - లేదా సొసైటీ మెంబర్ల మధ్యగాని ఏవైనా తగవులు పొడచూపితే - సదరు వ్యవహారముల పరిష్కారం నిమిత్తం కోర్టులో పిటీషన్ దాఖలు చేసి, కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలి. అందుపై కోర్టు Liquidator ని Appoint చేయడంతో సహా, ఉచితమైన ఆర్డరు వేసి, సదరు తగవును పరిష్కరించవచ్చును.

అయితే సదరు సొసైటీకి కేంద్ర ప్రభుత్వం గాని, లేదా రాష్ట్ర గవర్నమెంటుగాని Contributory అయి యుంటే సదరు గవర్నమెంటు యొక్క అనుమతి లేనిదే ఏ సొసైటీని రద్ద చేయరాదు. అట్టి గవర్నమెంటు సదరు సొసైటీలో మెంబరుగా యున్నా సరే ఆ గరవ్నమెంటు యొక్క అనుమతి లేనిదే సొసైటీని రద్దు చేయరాదు.

ఈ సెక్షను ప్రకారం రద్ద చేయబడిన ఏ సొసైటీ అయినా సదరు సొసైటీ యొక్క ఆస్తులు ఏవిధంగా వినియోగింపబడినవో రిజిస్ట్రారుకు పూర్తి సమాచారాన్ని అందజెయ్యాలి.

25. Property of Dissolved Society :-

If upon the dissolution of any society, there remains, after the satisfaction of all its debts and liabilities, any property, the same shall not be delivered to or distributed among the members of the said society or any of them, but shall be delivered to some other society, with a similar objective to be named by a special resolution, or in default thereof, by the Court:

Provided that this section shall not apply to any society which is founded or established by the contribution of shareholders in the nature of a Company.

వ్యాఖ్య

ఏదైనా సొసైటీ రద్ద చేయబడితే (dissolve చేయబడితే) అట్టి సొసైటీ యొక్క అప్పులను తీర్చివేయగా బాధ్యతలు నెరవేర్చగా, ఇంకను ఏదైనా ఆస్తి మిగిలి యుంటే సదరాస్తిని సొసైటీ మెంబర్లకు పంచిపెట్టరాదు. అయితే స్పెషల్ రిజల్యూషన్‌లో తీర్మానించిన ప్రకారం ఇట్టివే అయిన ఆశయములతో కూడిన మరియొక సొసైటీకి చెందజేయాలి. అట్టి స్పెషల్ తీర్మానం ఏదియు లేకపోతే కోర్టు ఆర్డరు ప్రకారం నడుచుకోవాలి.

అయితే ఏదైనా కంపెనీ తన వాటాదార్ల విరాళములతో ఏదైనా సొసైటీని స్థాపించియుంటే అట్ట సొసైటీకి ఈ సెక్షను వర్తించదు.

26. Liquidators to make an Account after Winding-up of a Society :-

(1) As soon as the affairs of a society are fully wound-up, the liquidator shall make an account of the winding-up showing how the winding-up has been conducted and the property of the society has been disposed of and call a general body meeting of the society for the purpose of placing before it the account and giving any explanation in respect thereof.

(2) Within one week after the meeting convened under Sub-Section (2), the Liquidator shall send to the Registrar, a copy of the account and shall make a return to him of the holding of the meeting and of its date.

వ్యాఖ్య

ఏదేని సొసైటీ రద్దు చేయబడి Liquidator ని appoint చేస్తే - సదరు Liquidator సదరు సొసైటీ Liquidation వ్యవహారం అంతా పూర్తి చేసిన తరువాత - సదరు సొసైటీ లెక్కలన్నిటిని తయారుచేసి - ఆస్తులను ఏవిధంగా వినియోగము చేయబడెనో చూపించుతూ రిపోర్టు తయారుచేసి - సదరు రిపోర్టు యొక్క ఆమోదము నిమిత్తం సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేసి, ఆ సర్వసభ్య సమావేశంలో మెంబర్లందరికి సదరు రిపోర్టును తెలియపరచాలి. సదరు లిక్విడేషన్ వ్యవహారంలో ఏవైనా వివరణలు సభ్యులు కోరితే సదరు సర్వసభ్య సమావేశంలో లిక్విడేటరు సందేహనివృత్తి చెయ్యాలి.

సదరు విధముగ సర్వసభ్య సమావేశం జరిపిన ఒక వారం రోజులలోగా లిక్విడేటరు సదరు సొసైటీ యొక్క ఎకౌంట్సును - తన రిపోర్టును రిజిస్ట్రారుకు పంపాలి.

27. Enforcement of Orders :-

Orders made under Section 24 shall, on application, be enforced as follows :-

(a) When made by a liquidator, by any civil court having local jurisdiction in the same manner as a decree of such Court; and

(b) When made by the Court on appeal, in the same manner as a decree of that Court.

వ్యాఖ్య

ఇందులో 24వ సెక్షను ప్రకారం వేయబడిన ఆర్డర్లలో - ఏదేని ఆర్డరు లిక్విడేటరు చేత వేయబడితే దానిని దరఖాస్తుదారు అమలు పిటీషను దాఖలు చేసి, సదరు సొసైటీ Jurisdiction గల సివిల్ కోర్టు ద్వారా - అదే కోర్టు Pass చేసిన డిక్రీ వలె అమలు పరచవచ్చును.

ఏదేని ఆర్డరు అప్పీలులో వేయబడితే ఆ కోర్టు Pass చేసిన డిక్రీ వలెనే అమలు పరచవచ్చును.

★

CHAPTER - V

MISCELLANEOUS

28. Societies Financed by the Government :-

where a Government is a member of is wholly or substantially financing a society it may place such terms and conditions on the society as are mutually agreed upon or through specific public policy notified by the Government for this purpose.

వ్యాఖ్య

ఏదేని సొసైటీలో గవర్నమెంటు మెంబరుగా ఉన్నను; లేదా ఆ సొసైటీకి పూర్తిగా గాని లేదా ఎక్కువ సంఖ్యలోగాని ఆర్థికంగా సహాయపడినను; ఆ సొసైటీపై గవర్నమెంటు తన యొక్క ఆధిపత్యపు షరతులను విధించవచ్చును. ఆ షరతులు సొసైటీ - గవర్నమెంటుల మధ్య ఉభయులకు అంగీకారము కుదిరినదైనను కావచ్చు లేదా గవర్నమెంటు ఉద్దేశించిన ఆశయములు జనబాహుళ్యం నిమిత్తం అమలు పరచుటకు వీలు కలిగించేవి ఉండవలెను. అలాగా గవర్నమెంటుచే ప్రచురించబడిన Public Policy కి అనువర్తించి ఉండవలెను.

29. Fees to be fixed by the Government :-

(1) The Government shall, from time to time, prepare a table of fees payable:

(a) For registration of Societies, which may include Mahila Mandals and Youth Association:

(b) for filing or recording or registering any document required by this Act to be filed or recorded;

(c) for inspection of documents in the custody of the Registrar;

(d) for making or granting copies of reasons, entries or documents, before or after registration; and

(e) for such other matters appear to the Government necessary to give effect to the purposes of this Act.

(2) The table of fees so prepared shall be notified.

(3) All fees, charges and other sums paid to the Registrar or any officer of the Government in pursuance of this Act, shall be credited to the Government.

వ్యాఖ్య

1) ఈ దిగువ చెప్పబడిన వ్యవహారముల నిమిత్తం గవర్నమెంటు ఎప్పటికప్పుడు ఫీజు నిర్ణయించవచ్చును. అది ఒక టేబిల్ రూపంలో ఉండాలి: అవేవనగా:

a. మహిళా మండలులు - యువజన సంఘాలుతో సహా ఏవైనా సొసైటీలను రిజిస్ట్రేషను చేయు నిమిత్తం చెల్లించదగు ఫీజు;

b. ఈ చట్టంలో పేర్కొనబడిన ఏదేని document ను ఫైలు చేయుటకు, రికార్డు చేయుటకు, రిజిస్టరీ చేయుటకు చెల్లించవలసిన ఫీజు;

c. రిజిస్ట్రారు వారి ఆధీనంలో ఉన్న (Custody) ఏదేని డాక్యుమెంటు పరిశీలన నిమిత్తం చెల్లించవలసిన ఫీజు.

d. రిజిస్ట్రేషను అనంతరం ఏవైనా కాపీలు తీసికొనుటకు, రిజిస్ట్రేషను అనంతరం - ముందుగాను కూడా ఏవేని డాక్యుమెంట్సులోని Entries యొక్క నకలు తీసికొనుటకు చెల్లించదగు ఫీజు.

e. గవర్నమెంటు అభిప్రాయంలో ఈ చట్టం యొక్క ఉద్దేశ్యం నెరవేర్చుటకు అవసరమగు ఏ ఇతర వ్యవహారములకు ఎంత ఫీజు చెల్లించవలసి యుండునో గవర్నమెంటు నిర్ణయించి ఎప్పటికప్పుడు Notify చేయుచుండవలెను.

2) ఆ ప్రకారం నిర్ణయించబడిన ఫీజు యొక్క Table ను గవర్నమెంటు Notify చేయాలి.

3) ఈ చట్టం ప్రకారం రిజిస్ట్రారుకుగాని, గవర్నమెంటు ఆఫీసరుకు గాని చెల్లించబడిన ఫీజును గవర్నమెంటు ఖాతాకు జమ కట్టాలి.

30. Superintendence and Control over Registrars :-

The Registrar General shall have superintendence and control over all other Registrars functioning under this Act.

వ్యాఖ్య

ఈ చట్టం పరిధికి లోబడి వ్యవహరించే రిజిస్ట్రారులందరిపైన రిజిస్ట్రారు జనరల్‌కు Superintendence మరియు Control కలదు.

31. Power to Remove Difficulties :-

If any difficulty arises in giving effect to the provisions of this Act, in the first five years from the date of commencement of this Act, the Government after previous publication, by order make such provisions not inconsistent with the purposes of this Act, as appear to them to be necessary or expedient for removing of the difficulty.

వ్యాఖ్య

ఈ చట్టము అమలులోనికి వచ్చిన తేదీ నుండి 5 సంవత్సరములలోగా ఈ చట్టములోని అంశములను అమలు పరచుటలో ఏదేని ఇబ్బందికరమైన పరిస్థితి వస్తే - గవర్నమెంటు అట్టి పరిస్థితిని, ఇక్కట్లను తొలగించుటకు అవసరమైన అంశములను ప్రకటించి, ఆ సంకట పరిస్థితి నుండి వ్యవహారము చక్కదిద్దవచ్చును అయితే గవర్నమెంటువేయు ఆర్డరును ముందుగా ప్రకటించవలసియున్నది. గవర్నమెంటు వేయబోవు ఆర్డరును గాని, తీసికొనబోవు చర్యనుగాని ముందుగా ప్రకటించాలి. అట్లు తీసికొనెడి చర్య ఏదియు ఈ చట్టములోని అంశములకు వ్యతిరేకముగ ఉండరాదు. ఇబ్బందులను తొలగించు అధికారము గవర్నమెంటు ఉంచుకొనినది.

32. Repeals and Savings :-

(1) The Societies Registration Act, 1860, (Central Act 21 of 1860) in its application to the Andhra area of the State of Andhra Pradesh and the Andhra Pradesh (Telangana Area) Public Societies Registration Act, 1350 of (Act 1 of 1350F) are hereby repealed.

(2) Not withstanding such repeal, anything done or any action taken under the said Acts (including any order, rule, form regulation, certificate or bye-laws) in the exercise of any power conferred by or under the said Acts shall be deemed to have been done or taken in the exercise of the powers conferred by or under this Act as if this Acts was in force on the date on which such a taking was done or action taken.

వ్యాఖ్య

. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో - ఆంధ్రఏరియాలో ఇప్పటి వరకు అమలు జరుగుచున్న "The Societies Registration Act" (Central Act 21 of 1860 యున్ను; అనగా సదరు చట్టము ఆంధ్రఏరియాకు సంబంధించినంత వరకు తొలగించబడినది.

Repeal చేయబడినది. అటులనే Andhra Pradesh (Telangana Area) Public Societies Registration Act, Act - I of Fasli 1350 తొలగించబడినది. Repeal చేయబడినది.

ఈ కొత్త చట్టము Act-35 of 2001 అమలులోనికి వచ్చినప్పటి నుండి మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతటికి ఈ కొత్త చట్టమే అమలు జరుగును. ఈ కొత్త చట్టములో చెప్పబడిన అంశములు ఏవి ఎటులున్నను తొలగించబడిన (Repeal చేయబడిన) రెండు చట్టముల ననుసరించి తీసికోబడిన చర్యలు, వేయబడిన ఆర్డర్లు, చేయబడిన రిజిస్ట్రేషన్లు, ఈయబడిన సర్టిఫికేట్లు అన్నియు, చేయబడిన Bye-Laws Rules ఈ చట్టము క్రింద సంక్రమించిన అధికారమును బట్టి చేసినట్లే భావింపబడును.

Central Act 21 of 1860, The Societies Registration Act, కేంద్ర గవర్నమెంటుచే ఆమోదింపబడి అమలు జరుగుచుండెడిది. సదరు చట్టమును పూర్తిగా Repeal చేయు అధికారము A.P. గవర్నమెంటుకు లేదు. కావున Andhra Pradesh రాష్ట్రంలో Andhra area కి సంబంధించినంత వరకు Repeal చేయబడినది. A.P. (Telangana) area లో అమలు జరుగుచున్న Public Societies Registration Act, Act - I of 1350 ఫసలీ పూర్తిగా తొలగింపబడినది.

తొలగించబడిన చట్టముల క్రింద తీసికొనబడిన చర్యలన్నియు ఈ క్రొత్త చట్టము క్రింద తీసికొనినట్లే భావించవలెను.

THE END

MEMORANDUM OF ASSOCIATION

1. **Name of the Association :**

2. **Location (Full Address) :**

3. **AIMS & OBJECTS :**

   1. To develop Social contents and spirit of fellow feeling among its members and
      to maintain a Library with good books, periodicals and news papers.
   2. To strive for the eradication of illeteracy.
   3. To develop the Social and cultural activities for the running of the Society.
   4.
   5.
   6.

Signature of the President

4. LIST OF MEMBERS OF THE EXECUTIVE COMMITTEE :

SL.NO.	NAME & FATHER'S NAME	OCCUPATION	FULL ADDRESS
1.		PRESIDENT	
2.		VICE-PRESIDENT	
3.		SECRETARY	
4.		JOINT-SECRETARY	
5.		TREASURER	
6.		MEMBER	
7.		MEMBER	
8.		MEMBER	
9.		MEMBER	

Signature of the President

5. We undersigned are desious of forming into Association under the Societies Registration Act 2001 in pursuance of this Memorandum of Association and we wish to get the Society Registration under the Societies Registratioin Act.

SL.NO.	SIGNATURE	OCCUPATION	FULL ADDRESS
1.		PRESIDENT	
2.		VICE-PRESIDENT	
3.		SECRETARY	
4.		JOINT-SECRETARY	
5.		TREASURER	
6.		MEMBER	
7.		MEMBER	
8.		MEMBER	
9.		MEMBER	

WITNESSES :

SL.NO.	NAME & FATHER'S NAME	OCCUPATION	FULL ADDRESS
1.			
2.			

Station :

Date :

Signature of the President

RULES AND REGULATIONS

1. **NAME OF THE ASSOCIATION**

2. **LOCATION**

3. **MEMBERSHIP:**

The Membership in this Society is open to all who have completed the age of 18 Years Admission Fee is Rs. ____________ only. Monthly subscription is Rs. __________ (Rupees ______ ______________________ only) for the embers who are enrolled themselves as Members in the Association. Any complaint received against the Members, they shall be removed from the Association by the General Body Meeting. The Membership of the Association shall cease in the case of failure to pay the subscription continuously for a period of 3-Months and the mehaviour of those is found from detrimental to the interests of the Association.

4. **GENERAL BODY AND ITS FUNCTIONS:**

(a) To elect members as Managing Committee.

(b) To approve expenditure statement of the previous year and pass the budget for the ensuring year.

(c) To approve the annual report of the Association.

(d) To appoint an Auditor if necessary.

(e) The General Body shall usually meet once in a year in the month of ____________________

5. **EXECUTIVE COMMITTEE AND ITS FUNCTIONS:**

(a) The Executive Committee shall consist of Members elected by the General Body Viz., President, Vice-President, Secretary, Joint-Secretary, Treasurer and members totaling Members.

(b) The Executive Committee shall be responsible for the implementation of the resolutions passed by the General Body.

(c) The Executive Committee shalll meet once in a month and functioning the activities of the Association.

(d) The executive Committee will elect every year by the General Body

(e) Any vacancy caused in the Executive Committee shall be filled up by Co-option for the residuary period.

CERTIFICATE

1. Certified that the Association is formed with no profit motive and no commercial activity is involved in its working

2. Certified that the Office Bearers are not paid from the funds of the Association.

3. Certified that the Association would not engage in agitational activities to ventilate grievances.

Signature of the President

6. **DUTIES OF THE OFFICE BEARERS:**

(a) PRESIDENT:- To conduct meeting as Chairman of the meeting. To approve and maintain the working of the Association. In any case, the president shall not perform his duties, the Vice-President shall perform the duties of the President. In any case the Vice-President shall not perform the duties, the Secretary or any Member shall perform the duties of the President.

(b) VICE-PRESIDENT: In the absence of the President, the Vice-President shall perform the functions of the President.

(c) SECRETARY:- The Secretary shall receive application from the intending Members. He shall keep all the accounts regularly and properly maintained. He shall perform all the duties as entrusted by the Managing Committee. He shall be responsible for the safe-guard of the property of the Association. He should prepare the annual report and submit the same to the General Body.

(d) JOINT-SECRETARY:- In the absence of the Secretary, the Joint-Secretary shall perform the functions of the Secretary.

(e) TREASURER:- He shall receive all the donations and contributions etc., He shall expend the amount after passing receipts and maintain accounts with the permission of the President and Secretary, He shall open savings Bank deposits and to with-draw whenever necessary and to spend the amount to an extent of Rs.__________ (Rupees __________ __________ only) per month in the matter of urgent, necessary and it should be rectified in the next General Body Meeting. In any case, any difference in cash account raise, the Treasurer will responsible for the same.

7. **QUORUM:** The Quorum for the General Body should be 3/5 of the Members on rolls and to the Executive Committee it should be 3/5.

8. **FUNDS:** All contributions and donations collected or accepted shall usually forms general funds of the Association. The funds shall be spent only for the attainment of the objects of the Association and no portion thereof shall be paid or transferred to any of its Members directly or indirectly through any means.

9. **AMENDMENTS:** No amemdment or alteration shall be made in the purpose of the Association unless it is voted by 3/5th of the Members present at a meeting covered for the purpose and confirmed by 3/5th of the Members agreed at the second special meeting.

10. **WINDING UP:** In case the Society has to be woundup, it shall be governed by Sections of the Societies Registration Act 2001 and that the property funds of the Society that will remain after full satisfaction of the liabilities of the Society will be transferred or paid to some other institution having similar aims and objects as voted by the General Body. No amendments or alteration shall be made in the purpose of the Association unless it is voted by 3/5th of the Members agreed at the second special meeting.

11. There is no commercial motive or business in forming the Society.

Signature of the President

We, the under signed do here by certify that this is the correct copy of Rules and Regulations of the said Society.

SL.NO.	SIGNATURE	OCCUPATION	FULL ADDRESS
1.		PRESIDENT	
2.		VICE-PRESIDENT	
3.		SECRETARY	
4.		JOINT-SECRETARY	
5.		TREASURER	
6.		MEMBER	
7.		MEMBER	
8.		MEMBER	
9.		MEMBER	

WITNESSES :

SL.NO.	NAME & FATHER'S NAME	OCCUPATION	FULL ADDRESS
1.			
2.			

Station :

Date :

Signature of the President